**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:181 | శనివారం జనవరి 24, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# గుజరాత్ సీన్..
## కేరళలో రిపీట్: ప్రధాని మోదీ

**చారిత్రక విజయం: ఇటీవల తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం (101 సీట్లలో 50 సీట్లు) కేరళ రాజకీయాల్లో పెను మార్పుకు సంకేతమని మోదీ పేర్కొన్నారు.**

**గుజరాత్ నమూనా: 1987లో గుజరాత్‌లోని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విజయంతోనే అక్కడ బీజేపీ ప్రస్థానం మొదలైందని.. ఇప్పుడు కేరళలో కూడా అదే పునరావృతం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు.**

**మూడో ప్రత్యామ్నాయం: ఇన్నాళ్లూ రాష్ట్రాన్ని పాలించిన ఎల్‌డీఎఫ్ , యూడీఎఫ్ కూటములు ఒకే నాణేనికి రెండు పార్శ్వాలని, ప్రజలకు ఇప్పుడు బీజేపీ రూపంలో బలమైన 'మూడో మార్గం' కనిపిస్తోందని అన్నారు.**



కేరళలో మార్పు అనివార్యమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తిరువనంతపురంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. గుజరాత్‌లో భాజపా విజయం ఒక నగరం నుంచే ప్రారంభమైందని.. ఇదే సీన్ కేరళలో కూడా రిపీట్ అవుతుందన్నారు. ఇటీవల నగరంలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్)ల అవినీతిని అంతం చేస్తామన్నారు. 'రాబోయే ఎన్నికలు రాష్ట్ర పరిస్థితులను మార్చేస్తాయి. ఇప్పటివరకు మీరు రెండువైపులా (ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్‌లను ఉద్దేశిస్తూ) మాత్రమే చూశారు. అవి రాష్ట్రాన్ని నాశనం చేశాయి. మూడోవైపు ఉంది. అది అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తుంది. అదే భాజపా. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్‌లకి వేర్వేరు జెండాలు ఉన్నప్పటికీ.. వాటి అజెండా ఒక్కటే.

2లో

### తన చిత్రపటంతో కనిపించిన చిన్నారి.. మోదీ స్పందన వైరల్



2లో

# MSMEలకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

**తేదీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు, అంటే జనవరి 27న అఖిల పక్ష సమావేశం జరగనుంది.**

**నిర్వాహకులు: కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఉభయ సభల ఫ్లోర్ లీడర్లతో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నారు.**

**లక్ష్యం: బడ్జెట్ సమావేశాల ఎజెండాను ఖరారు చేయడం మరియు సభ సజావుగా సాగేలా అన్ని పార్టీల సహకారం కోరడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం.**



అమరావతి: రుణాల రీషెడ్యూల్‌తో రూ.1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్‌ఎంఈలు , వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్‌ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. పేజి 2లో

### కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..



2లో

### ఏపీ లిక్కర్ స్కామ్.. మిథున్‌రెడ్డిని 7గంటల పాటు ప్రశ్నించిన ఈడీ



2లో

# మంత్రి నారా లోకేశ్ బర్త్‌డే..
## శుభాకాంక్షల వెల్లువ



**నారా బ్రాహ్మణి: "నా బలం, నా ప్రశాంతత అయిన లోకేశ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు నిశ్శబ్దంగా మోస్తున్న బాధ్యత, సమాజంలో మార్పు కోసం మీరు పడుతున్న శ్రమ మా అందరికీ స్ఫూర్తి" అంటూ తన భర్తపై ఉన్న ప్రేమను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.**

**నారా భువనేశ్వరి: "కొడుకు ఎంత ఎదిగినా తల్లికి పసిబిడ్డే. లోకేశ్ మంత్రిగా ప్రజల ప్రశంసలు అందుకుంటుంటే గర్వంగా ఉంది" అని ఆశీర్వదించారు.**

**నందమూరి బాలకృష్ణ: తన అల్లుడు ప్రజాసేవలో నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.**

2లో

# బేర్ రిటర్న్స్
## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..



2లో

**6 లక్షల కోట్లు ఆవిరి**

### స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్



విశాఖ: ప్రతిఒక్కరూ స్వయంకృషితో ఎదిగి అందరి మన్ననలు అందుకోవాలని మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ పేర్కొన్నారు. విశాఖ జిల్లా కాపులుప్పాడలోని ప్రముఖ విద్యా సంస్థ శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్‌లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థినులు గీసిన అద్భుతమైన చిత్రాలతో కూడిన ఎగ్జిబిషన్‌ను శైలజా కిరణ్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ జీవిత చరిత్రలోని ముఖ్య ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తనను ఉద్దేశించి పాడిన పాటకు శైలజా కిరణ్ ఉద్వేగానికి లోనయ్యారు. పేజి 2లో

# భారీ వర్షంలోనే..
## సైనికుల రిపబ్లిక్ డే రిహార్సల్స్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా దిల్లీలో పరేడ్ కోసం త్రివిధ దళాలు సిద్ధమవుతున్నాయి. ఇందుకోసం కర్తవ్యపథ్‌లో భారీ సన్నాహకాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఉరుములతోకూడిన వర్షం కురుస్తున్నప్పటికీ సైన్యం మాత్రం కవాతును కొనసాగించింది. తడిసిన యూనిఫాం, బూట్లతోనే సైనిక బృందాలు సాధన చేయడం గమనార్హం.

దిల్లీలో జనవరి 26న జరిగే పరేడ్ కోసం ఆయా విభాగాలు సన్నాహక ప్రదర్శన నిర్వహించాయి. ఈ క్రమంలో వర్షం కారణంగా ఆ మార్గం జారుడుగా మారినప్పటికీ.. సైనిక బృందాలు కవాతును ఫుల్ జోష్‌తో కొనసాగించాయి.



పేజి 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఆ ప్రచారం నమ్మొద్దు: సీపీ సజ్జనార్



హైదరాబాద్: పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసులో మాజీ మంత్రి కేటీఆర్(ఖు=)ను సిట్ అధికారులు విచారించినట్టు సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉదయం 11 గంటలకు కేటీఆర్ విచారణకు వచ్చారు. కేసుకు సంబంధించిన కీలక అంశాలను రాబట్టడంతో పాటు రికార్డులో ఉన్న సాక్ష్యధారాలతో వాటిని విశ్లేషిస్తున్నాం. సాక్షులు ఎవరినీ సంప్రదించవద్దని, ప్రభావితం చేయొద్దని సూచించాం. అవసరమైతే మళ్లీ విచారణకు రావాల్సి ఉంటుందని తెలిపాం. క్రైమ్ నంబర్ 243/2024కి సంబంధించి మాత్రమే ఇవాళ కేటీఆర్ విచారణ జరిగింది.
రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే విస్తృత ఆరోపణలకు సంబంధించిన కేసు ఇది. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని, ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. సిట్‌కు ఇటువంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోంది. ధ్రువీకరించని, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేయవద్దని ప్రజలను కోరుతున్నాం. చట్టబద్ధమైన, అధికారిక మార్గాల ద్వారా వెల్లడించిన వాస్తవాలను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని సజ్జనార్ తెలిపారు.

## బంగ్లాలో అత్యంత దారుణ పరిస్థితులు - యూనస్‌పై మండిపడ్డ షేక్ హసీనా



బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్‌పై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన దేశాన్ని అరాచకంలోకి నెట్టివేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ దేశంలో పరిస్థితులు అత్యంత దారుణంగా మారాయని అన్నారు. దక్షిణాసియా ఫారెన్ కరస్పాండెంట్స్ క్లబ్ దిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఒకప్పుడు శాంతియుత దేశంగా ఉన్న బంగ్లాదేశ్.. ఇప్పుడు తీవ్ర హింస, భయం, విధ్వంసాన్ని ఎదుర్కొంటోందన్నారు. "బంగ్లాదేశ్‌లో గతేడాది ఆగస్టులో జరిగిన కుట్ర తర్వాత దేశం భయాందోళనలకు గురైంది. ఎక్కడ చూసినా అణచివేత. స్వేచ్ఛ కనుమరుగైంది. సంస్థలు బలహీనపడ్డాయి. మతతత్వ శక్తులు రెచ్చిపోతున్నాయి. మహిళలపై హింస, లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయి. దేశం భయంతో నిండిపోయింది. బంగ్లాదేశ్ నేడు రక్తంతో తడిసిన ప్రాంతంగా మారింది. ఇటువంటి సంక్షభ సమయంలో రాజ్యాంగాన్ని రక్షంచుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి, హింసాత్మక పాలనకు ముగింపు పలికేందుకు పోరాటం చేయాలి" అని షేక్ హసీనా పిలుపునిచ్చారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవ.. మేడారం జాతరకు నిధులు విడుదల



హైదరాబాద్: ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవతో కేంద్ర పర్యాటక మంత్రిత్వశాఖ, గిరిజన మంత్రిత్వశాఖలు రూ.3.70కోట్లు విడుదల చేశాయి. మేడారం చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో పర్యాటకాన్ని ప్రోత్సహించడం కోసం గిరిజన సర్క్యూట్ పేరిట గతంలో రూ. 80 కోట్లతో ఆయా ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించింది. యునెస్కో గుర్తింపు లభించిన రామప్ప దేవాలయ అభివృద్ధి కోసం రూ.140 కోట్లు ఖర్చు చేస్తోంది. అమ్మవార్లకు బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకోవడానికి రాష్ట్రం నలుమూలల నుంచి, చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం జాతర జరిగే నాలుగు

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు..

**మొదటి పేజీ తరువాయి**

ముంబయి: అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు, నిరుత్సాహకర త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో దేశీయ స్టాక్ సూచీలు మరోసారి భారీ నష్టాలు చవిచూశాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలూ ప్రభావం చూపాయి. దీంతో ఉదయం లాభాల్లో కదలాడిన సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల మేర పతనం కాగా.. నిఫ్టీ 25,050 దిగువ స్థాయికి చేరుకుంది. దీంతో నిన్నటి లాభాల సంబరం ఒక్కరోజుకే పరిమితమైంది. మదుపర్ల సంపద రూ.6 లక్షల కోట్ల మేర ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.452 కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,335.94 (క్రితం ముగింపు 82,307.37) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,471.82 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 769.67 పాయింట్ల నష్టంతో 81,537.70 వద్ద ముగిసింది. నిఫ్టీ 241.25 పాయింట్ల నష్టంతో 25,048.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.93 వద్ద మరోసారి ఆల్‌టైమ్ కనిష్ఠానికి చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఎటెర్నల్, ఇండిగో, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.79 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4926 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**

మార్కెట్ పతనానికి అతిపెద్ద కారణం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండడం. వరుసగా 13వ రోజైన గురువారం 2,550 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించారు. జనవరిలో ఇప్పటివరకు వారు దాదాపు రూ.36,591 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఇది ప్రభావం చూపింది.
లంచం ఆరోపణల కేసులో అదానీ గ్రూప్ ప్రమోటర్లకు సమన్లు పంపేందుకు అమెరికాకు చెందిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ కోర్టు అనుమతి కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో అదానీ గ్రూప్ షేర్లు (అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ వంటివి) 13 శాతం వరకు నష్టపోయాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.
డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో జీవనకాల కనిష్ఠ స్థాయి అయిన 91.99కి పడిపోయింది. కరెన్సీ బలహీనపడటం విదేశీ ఇన్వెస్టర్లను మరింతగా అమ్మకాల వైపు నడిపిస్తోంది.
మరోవైపు అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య సుంకాల విషయంలో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతుండటం ఇన్వెస్టర్లలో ఆందోళన రేకెత్తిస్తోంది. దీనికితోడు సిప్లా, ఇండిగో వంటి దిగ్గజ కంపెనీల త్రైమాసిక ఫలితాలు నిరాశ పరిచాయి. సిప్లా లాభాలు 57% క్షణించడంతో ఆ కంపెనీ షేర్లు 5 శాతం మేర క్షణించాయి. ఇండిగో లాభాల్లో 78 శాతం క్షణత నమోదు కావడంతో కంపెనీ షేరు విలువ 4 శాతం మేర పడిపోయింది.

## స్వయంకృషితోనే ఎదగాలి.. గౌరవం పొందాలి: మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్

**మొదటి పేజీ తరువాయి**

అనంతరం శైలజా కిరణ్ మాట్లాడుతూ.. దేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లబభాయ్ పటేల్ పాత్ర ఎనలేనిదన్నారు. 565 సంస్థానాలను విలీనం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఉప ప్రధానిగా, హోంమంత్రిగా ఆయన అందించిన సేవలు శ్లాఘనీయమని కొనియాడారు. ఆయన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మార్గదర్శి సిబ్బంది ద్వారా లక్ష మొక్కలు నాటామని.. ఇప్పుడు 10 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తమ జీవితంలో 100 మొక్కలైనా నాటాలని లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారితో ప్రేమగా మెలగాలని సూచించారు.

## భారీ వర్షంలోనే.. సైనికుల రిపబ్లిక్ డే రిహార్సల్స్

**మొదటి పేజీ తరువాయి**

గుర్రాలు, ట్యాంకర్లు సహా ఆయా బృందాలు వర్షాన్ని లెక్కచేయకుండా ముందుకు సాగాయి. ఇలా వివిధ ఆర్మీ కంటింజెంట్లు కవాతు చేస్తుండగా.. ఆ ప్రాంతమంతా దేశభక్తి గీతాలతో మారుమోగిపోయింది.
పరేడ్‌లో ఈయూ కంటింజెంట్..!
ఈసారి గణతంత్ర దినోత్సవాలకు ఐరోపా సమాఖ్య (ఈయూ) నేతలు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి సైనిక బృందాలు కవాతులో పాల్గొననున్నాయి. అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లతో విరుచుకుపడుతున్న వేళ.. ఐరోపా నేతల భారత పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావు' లేరు: కేటీఆర్



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల అసమర్థ పాలన నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు కాలక్షప కథచిత్రాలు నడుపుతున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ముగిసిన అనంతరం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. "సిట్ విచారణకు పూర్తిగా సహకరించాను. ఎందుకు లీకులు ఇస్తున్నారని సిట్ అధికారులను ప్రశ్నించాను. ఈ ప్రభుత్వం లీకు వీరుల ప్రభుత్వం. కేవలం లీకుల మీద నడిచే ప్రభుత్వం. హీరోయిన్ల పేరుతో దుష్ప్రచారం చేశారు.. అది నిజమేనా అని సిట్‌ను అడిగా. మేం అలాంటి వార్తలు మీడియాకు చెప్పలేదని సిట్ అధికారులు చెప్పారు.
అడ్డగోలు లీకులను నమ్మి తప్పుడు వార్తలు ఇవ్వొద్దని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నా. మాకు కూడా కుటుంబాలు ఉన్నాయని మీడియాకు నా విజ్ఞప్తి. ఇప్పుడు మా ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని సిట్‌ను అడిగాను. మీకు ఏ నటులు ఫిర్యాదు చేశారని సిట్‌ను ప్రశ్నించా. నా ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారు. ఏవో కొన్ని పేర్లు చెప్పి.. వాళ్లు తెలుసా అని అడిగారు. మమ్మల్ని విచారించడంపై లీకులు వండి మీడియాకు ఇస్తారు. ఈరోజు నన్ను ఎవరితోనూ కలిపి విచారించలేదు. ఇవాళ్టి విచారణలో నేను తప్ప ఏ 'రావూ' లేరు. మరోసారి విచారణకు పిలుస్తామంటే.. వస్తానని చెప్పాను" అని కేటీఆర్ తెలిపారు.

# గుజరాత్ సీన్.. కేరళలో రిపీట్: ప్రధాని మోదీ

**మొదటి పేజీ తరువాయి**

అదే అవినీతి, జవాబుదారీతనం లేకపోవడం. ఇప్పుడు ప్రజల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం అవసరం, ఆ పని మేం చేస్తాం' అని మోదీ అన్నారు. కేరళ ప్రజలు భాజపాపై నమ్మకం ఉంచి.. తమతో చేతులు కలపాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శబరిమల ఆలయంలో బంగారు చోరీ గురించి ఆయన ప్రస్తావించారు. దీనిపై విచారణ జరిగేలా చూడటం 'మోదీ గ్యారెంటీ' అని పేర్కొన్నారు.

## తన చిత్రపటంతో కనిపించిన చిన్నారి.. మోదీ స్పందన వైరల్

**మొదటి పేజీ తరువాయి**

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ లో ప్రధాని మోదీ పర్యటిస్తున్నారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో నిర్వహించిన ర్యాలీలో భాజపా కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సభలో తన చిత్రపటాన్ని పట్టుకొని నిల్చున్న బాలుడిని ఉద్దేశించి మోదీ స్పందించిన తీరు వైరల్‌గా మారింది. "ఆ చిత్రపటాన్ని పట్టుకొని చాలాసేపటి నుంచి చిన్నారి నిల్చొనే ఉన్నాడు. అంతసేపు నిల్చుంటే అలసిపోతావు. దాని మీద నీ చిరునామా రాసి, ఆ ఫొటో నాకివ్వు. నేను నీకు లేఖ రాస్తాను. ఆ చిత్రం బాలుడి ప్రేమకు నిదర్శనం. దానిని జాగ్రత్తగా తీసుకురండి" అని మోదీ తన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ (ూా+)కి సూచించారు. దాంతో సభలో ఉన్నవారంతా హర్షం వ్యక్తం చేశారు.

## MSMEలకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి: సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

"ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశాం. ఇప్పటి వరకు రూ.49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి" అని చంద్రబాబు సూచించారు.

## కల్తీ నెయ్యి కేసులో ముగిసిన సిట్ విచారణ..

**మొదటి పేజీ తరువాయి**

నెల్లూరు: తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా కేసులో విచారణను సిట్ ముగించింది. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది. 15 నెలలపాటు 12 రాష్ట్రాల్లో సిట్ విచారణ సాగింది. బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు పొమిల్ జైన్, విపిన్ జైన్ కీలక సూత్రధారులుగా గుర్తించారు. ఏపీతోపాటు 12 రాష్ట్రాలకు చెందిన సంస్థలు, వ్యక్తుల హస్తం ఉన్నట్లు సిట్ వెల్లడించింది. ఛార్జిషీట్‌లో 24 మందిని నిందితులుగా సిట్ పేర్కొంది. మరో 12 మంది హస్తం ఉన్నట్లు కోర్టుకు అధికారులు తెలిపారు. తొలుత కల్తీ నెయ్యి కేసు విచారణకు రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను నియమించగా.. సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటైంది. కేసు మూలాలు తొలుత తమిళనాడులో ఉన్నట్లు దర్యాప్తు బృందాలు భావించాయి.
విచారణలో సీబీఐలోని డీఎస్పీలు, సీఐలతోపాటు రాష్ట్రానికి చెందిన 30 మంది అధికారులు పాల్గొన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) నుంచి జేడీ వీరేశ్ ప్రభు, విశాఖపట్నం డీఐజీ మురళీ రాంబా, రాష్ట్రం నుంచి గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, విశాఖ రేంజి డీఐజీ గోపీనాథ్ జెట్టీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి డాక్టర్ సత్యేన్‌కుమార్ పాండా సభ్యులుగా ఉన్నారు. తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావును సీబీఐ డైరెక్టర్.. విచారణాధికారిగా నియమించడంతో దర్యాప్తులో ఆయన కీలకంగా వ్యవహరించారు. కేంద్ర దర్యాప్తు సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రశ్నావళి రూపొందించడం, నిందితులను విచారించారు.

## మంత్రి నారా లోకేశ్ బర్త్‌డే.. శుభాకాంక్షల వెల్లువ

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ (ఛీుతీు ూశీఎవంష్ట్ర) పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయన బర్త్‌డే విషెస్ తెలిపారు. మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, సంధ్యారాణి, వాసంశెట్టి సుభాష్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, డీఎస్‌బీవీ స్వామి, నారాయణ, పయ్యావుల కేశవ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సవిత, బీసీ జనార్దన్ రెడ్డి తదితరులు లోకేశ్‌కు శుభాకాంక్షలు చెప్పారు. విద్యా రంగంలో ఆయన విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని కితాబిచ్చారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చేందుకు, ఐటీ సంస్థల స్థాపనకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్.. మిథున్‌రెడ్డిని 7గంటల పాటు ప్రశ్నించిన ఈడీ

**మొదటి పేజీ తరువాయి**



హైదరాబాద్: ఏపీ మద్యం కుంభకోణం వ్యవహారంలో రాజంపేట వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి ఈడీ విచారణ ముగిసింది. హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయంలో దాదాపు 7గంటల పాటు విచారించిన అధికారులు..మిథున్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు చేశారు. విచారణ అనంతరం ఎంపీ తన నివాసానికి వెళ్లిపోయారు. ఇదే కేసులో నిన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని 7గంటల పాటు ఈడీ విచారించిన విషయం తెలిసిందే.

# పరిపాలన అంశాలపై అధికారులు దృష్టి సారించాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**●పరిపాలన అంశాలపై జిల్లా అధికారులతో సమావేశం**

జన సముద్రం న్యూస్ : జనవరి 23 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పరిపాలన అంశాలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిపాలన అంశాల పై అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ , తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి శాఖ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ స్థాయిలో ఉన్న ఖాళీల వివరాలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖల వద్ద అందుబాటులో ఉన్న ఇంట్రెస్ట్ ఫండ్స్ వివరాలను అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్ మెంట్ పెండింగ్ ప్రతిపాదనలు వారం రోజుల లోగా క్లియర్ చేయాలని అన్నారు.ప్రతి శాఖ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసే పెట్రోల్ బంక్ కు అగ్నిమాపక,ఇరిగేషన్, ఇతర శాఖలు అవసరమైన ఎన్.ఓ.సి జారీ చేయాలని అన్నారు. కోర్టు కేసులకు సంబంధించి ప్రతి శాఖ వివరాలను జనవరి 28 నాటికి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చే దరఖాస్తులను నిర్దిష్ట సమయం లోగా క్లియర్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేయని పాత సామాన్లు, కంప్యూటర్లను టేబుల్స్ తొలగించాలని అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి సందేశాన్ని క్లుప్తంగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రైవేటు భవనాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను షిఫ్ట్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ వెబ్సైట్లో ప్రతి శాఖకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# భద్రాచలం రామాలయంలో వశిష్ట సమానమైన ఆస్థాన పురోహితుని పోస్టు ఆనవాయితీ ప్రకారం వైదిక బ్రాహ్మణులనే నియమించండి.

**●భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారి డిమాండ్. రామాలయం ఈవో కు వినతి పత్రం సమర్పణ.**

జన సముద్రం న్యూస్ జనవరి 23 బ్యూరో చీఫ్ టెంపుల్. టౌన్ భద్రాచలం

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో అత్యంత ప్రధాన్యమైన వశిష్ట సమానమైన ఆస్థాన పురోహితులు లేకుండాగతమూడున్నరసంవత్సరాలుగా కాలం వెళ్లబుచ్చడం భావ్యం కాదని భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు తెలిపారు. ఆస్థాన పురోహితులు రిటైర్ అయిన పిదప మత సంబంధమైన ఇతర పోస్టులను ఫిలప్ చేయడం జరిగిందని, ముఖ్యమైన అత్యంత ప్రాధాన్యమైన ఆస్థాన పురోహితుని పోస్ట్ మాత్రం ఫిలప్ చేయకుండా రహస్య శక్తులు పనిచేశాయనే సందేహాన్ని పురోహిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. గత నెల రోజుల క్రితం మత సంబంధమైన 20 పోస్టులకుఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం వారు ప్రకటన ఇవ్వడం ఈ ప్రకటనలో అత్యంత ప్రాధాన్యమైన మూడున్నర సంవత్సరాలకు పైగా ఖాళీగా ఉన్న ఆస్థాన పురోహితుని పోస్ట్ఎంపిక గురించి ప్రస్తావన లేకపోవడంతో పురోహితుల సందేహం నిజమే నేమో అనిపిస్తుంది.భక్త రామదాసు గారి కాలం నుండి ఆస్థాన పురోహితునిగా వైదిక బ్రాహ్మణ వర్గానికి చెందిన అర్హులైన వారిని దేవస్థానం వారు ఎంపిక చేసుకుంటున్నారని, గత 100 సంవత్సరాలుగా ఆస్థాన పురోహితునిగా బ్రహ్మశ్రీ కోవూరు. విశ్వనాథ శాస్త్రి గారు, వజ్జల. రామచం ద్రయ్య గారు, చల్లా. కోదండ రామయ్య శర్మగారు, మూడున్నర సంవత్సరాల క్రితం రిటైరైన చెన్నావజ్జల. వెంకటేశ్వర ఆవధాని ఈ నలుగురు వైదిక బ్రాహ్మణ వర్గానికి చెందిన వారే కావడం తోఆస్థాన పురోహితుని పోస్టు ఆనవాయతి ప్రకారం వైదిక బ్రాహ్మణ సమాజం వారికే కేటాయించాలని పురోహిత సంఘం వారు రామాలయం కార్యనిర్వాహణాధికారి శ్రీ దామోదర్ రావు కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. భద్రాచలం రామాలయం ఈవోకు సమర్పించినఈ వినతి పత్రంపై పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ శర్మ, ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ శర్మ ప్రముఖ పురోహితులు ఆర్.వి. శేషు కుమార్ శర్మ, ఎం.వి శ్రీనివాస్, ఇంగువ రామకృష్ణ శాస్త్రి, కోవూరు, సుందర రామశాస్త్రి, ఎస్. రాజేశ్వర శర్మ, ప్రతాపురం. నరసింహాచార్యులు, కలకోట, శ్రీనివాసచార్యులు, బుక్కపట్నం. రామాచార్యులు, ఆర్. వి. శ్రీనివాస్, కంజర్ల. విజయ్ కుమార్, కేదార్నాథ్ శర్మ, పి. శ్రీనివాసచార్యులు,భాస్కరుని. సత్యప్రసాద్ శర్మ, సౌమిత్రి. భార్గ వాచార్యులు, కాదంబరి. కృష్ణ శర్మ మొదలగు వారు సంతకాలు చేశారు.



# అరైవ్ అలైవ్ ప్రచార కార్యక్రమం

**●రిలయన్స్ సీబీజీ క్యాంపులో రహదారి భద్రతపై అవగాహన**

ఎల్కతుర్తి, జనవరి 23 (జనసముద్రం)

అరైవ్ అలైవ్ రహదారి భద్రతా ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి మండలంలోని రిలయన్స్ సీబీజీ క్యాంపులో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం శుక్రవారం 23-01-2026న 8వ రోజుగా కొనసాగింది.ఈ సందర్భంగా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రహదారులపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవడం అత్యంత అవసరమని తెలిపారు.
మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటి వల్ల ప్రాణనష్టం జరిగే అవకాశాలపై అవగాహన కల్పించారు. అలాగే వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని క్యాంపులోని కార్మికులు, ఉద్యోగులకు రహదారి భద్రతపై పలు సూచనలు అందజేశారు.





# వసంత పంచమి అక్షరాభ్యాస మహోత్సవం అల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా

**●విద్యాభ్యాసానికి తొలి అడుగు వేసిన చిన్నారుల అక్షరాలు**

ఎల్కతుర్తి జనవరి 23 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ పాఠశాలలో శుక్రవారం అక్షరాభ్యాస మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సరస్వతి పూజలు నిర్వహించి, వేద పండితులు సదానిరంజన్ సిద్ధాంతి, గొంగళ్ళ శివకుమార్ మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యాభ్యాసానికి తొలి అడుగు వేసిన చిన్నారులు అక్షరాలు రాస్తూ ఆనందోత్సాహలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహం వ్యక్తం చేశారు. చదువుల తల్లి సరస్వతి దేవి ఆశీర్వాదాలతో తమ పిల్లలు మంచి విద్యతో పాటు సద్గుణాలు అలవరచుకోవాలని ఆకాంక్షించారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ అక్షరాభ్యాస మహోత్సవం అందరినీ ఆకట్టుకుంది.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్పురి కార్తీక్ రావు మాట్లాడుతూ, అక్షరాభ్యాసం చేస్తున్న చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని, ఉన్నత స్థాయికి చేరుకుని మంచి విద్యాబోధను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు, పెద్దలను గౌరవించే మంచి నడవడికను అలవరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి,ఉపాధ్యాయులు సరిత, అంబాల లావణ్య, రమ్య, భవాని, రచన, మౌనిక, దివ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా నిర్వాహకులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఘనంగా వసంత పంచమి వేడుకలు

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.

సరస్వతి శిశు మందిర్ ఆమనగల్ లో అంగరంగ వైభావంగా వసంత పంచమి వేడుకలు పాఠశాల వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కాటన్ మిల్ జిఎమ్.సాయి బాబు. విద్యా పీఠం వక్త బ్రహ్మచారి. పాఠశాల గౌరవ అధ్యక్షులు పాపి శెట్టి రాము. అధ్యక్షులు చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు దొంతు సత్యనారాయణ. కార్యదర్శి. కే విశ్వేశ్వర్. బావండ్ల అంజయ్య.విద్యార్థులు ఉపాధ్యాయురాలు. కవిత. భువనేశ్వరి. తల్లి దండ్రులు.... అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది పూజారి నాయనాచార్యులు. విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది.



# మాకు న్యాయం చేయండి బుడగ జంగాల ఆవేదన

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 23

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గత 20 సంవత్సరాలుగా నివాసముంటున్న బుడగ జంగాలకు అన్యాయం చేయొద్దు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి అనేక సేవలు అందిస్తున్నామని మాకు ఆధార్ కార్డు రేషన్ కార్డు కూడా ఓటు హక్కు కూడా పోతిరెడ్డిపల్లిలోనే ఉందని బుడగజంగాలు తెలిపారు. ప్రస్తుతం ఉంటున్న మా గుడిసెలను ఖాళీ చేయించి అడవిలోకి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ,గ్రామ సభ్యులు కలిసి అటవీ లో ఉన్న ఒక ప్రాంతాన్ని చూపెట్టినారు.మేము అక్కడ గుడిసెలు వేసుకుంటే శుక్రవారం ఉదయం సమయంలో కొందరు వ్యక్తులు వచ్చి గుడిసెలను తొలగించడం పట్ల కన్నీరు మున్నిరు అయినారు. మేము క్రింది స్థాయి జాతికి చెందిన వారమని ఇష్టారితిన మాట్లాడుతన్నారు అని తెలిపారు. మేము వీధిన పడ్డామని రెవెన్యూ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని మండల తహసీల్దార్ ను కోరారు. ప్రస్తుతం నివసిస్తున్న స్థలము నుండి గెంటివేస్తూ డంపు యాడు సమీపంలో గల భూమిని ఇందులోనే ఉండమని బెదిరించారని పత్రికా ముఖంగా తెలిపారు. మా గ్రామానికి పనిచేసే మీరు మమ్మల్ని ఎదిరిస్తున్నారా మేము చెప్పిన వద్దనే ఉండాలి అంటూ కొందరు గ్రామస్తులు వేధిస్తున్నారని తెలిపారు. దీనిపై పాత్రికేయులు తహసీల్దార్ సుజాతను వివరణ కోరగా జిపిఓ ను సంఘటన స్థలానికి పంపి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు.



# మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

చేవెళ్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 23 మొయినాబాద్ మండలం

నక్కలపల్లి గ్రామంలో మహానీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నక్కలపల్లి గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య మరియు ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ చేసిన త్యాగాలు అమూల్యమైనవని, ఆయన స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌజ్ దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు."నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అనే నినాదంతో యువతను దేశభక్తి వైపు నడిపించిన మహానీయుడు సుభాష్ చంద్రబోస్ అని వారు గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ముఖ్యంగా యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగళారం యాదయ్య , ఉపసర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు జీవన్ కుమార్,మంగళారం రవీందర్, నాయకులు నీలకంఠం,గౌరి రవి,చాకలి మల్లేష్,గౌరి శ్రీకాంత్, లక్ష్మణ్,మధు, అర్జున్,నవీన్, శ్రీకాంత్, సంపత్, సమీర్,సాయి కుమార్,ప్రశాంత్,విక్రమ్,శివ,మిట్టు,రాజు,



# గుంజపడుగు గ్రామంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ జనవరి 23 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి జిల్లాలోని మంథని నియోజకవర్గంలోని గ్రామం గుంజపడుగులో గురువారం రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దండవెన సంధ్య గ్రామంలోని బస్ స్టాండ్ దగ్గర గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని తెలిపారు. ఉప సర్పంచ్ ఎల్క లక్ష్మ నేటి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పౌర సమాచార సంక్షమ సంఘం మంథని నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ఎల్కసదానందం మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్ దేవరకొండ పోచం, మాజీ ఎంపీటీసీ దేవళ్ళ విజయకుమార్, ఇందారపు మల్లయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వల్భాపూర్ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**●లబ్ధిదారులకు ?74,500 విలువైన చెక్కులు అందజేత**

**●గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్**

**● కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ ఆధ్వర్యంలో**

ఎల్కతుర్తి జనవరి 23 (జనసముద్రం)

ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి గౌతమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి తిరుపతిరావుకు 60,000, పంచనేని ప్రశాంత్ రావుకు 14,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పేదలు, అవసరాల్లో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా మారుతోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారావు, రత్నాకర్ రావు, ముక్క ఐలయ్య, రామారావు, అంబాల రంజాన్, రఘునాథం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కొండకల్ గ్రామంలో వింత ఘటన

**●రైతు పొలంలో అకస్మాత్తుగా కుంగిన భూమి**

**●చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ.**

శంకర్ పల్లి జనసముద్రం న్యూస్ జనవరి 23

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో శుక్రవారం ఉదయం వింత ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఓ రైతు రోజువారీ పనుల నిమిత్తం తన పొలానికి వెళ్లగా, భూమి సుమారు 5 ఫీట్ల వెడల్పు, 3 ఫీట్ల లోతుకు కుంగిపోయి ఉండటాన్ని గమనించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని భూమి కుంగిన ప్రాంతాన్ని ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఇది భూకంప ప్రభావమా? లేక పాత బోరు బావి లేదా భూగర్భంలో ఖాళీలు ఉండటమే కారణమా? అంటూ ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు. భూమి అకస్మాత్తుగా కుంగిపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఘటనకు గల అసలు కారణం ఏమిటో తెలుసుకునేందుకు అధికారులు పరిశీలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్ట భద్రతా

- భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 1000 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- సీసీటివి కెమెరాల నిఘాతో పర్యవేక్షణ, నిరంతర నిఘా ఏర్పాటు
- ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు
- దొంగతనాల నివారణకై ఫేస్ రికగ్నేషన్ సాంకేతికతో ప్రత్యేక బృందాల ఏర్పాటు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**జన సముద్రం న్యూస్.జనవరి. 23.నల్గొండ జిల్లా**





చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 30 వరకు జరగనున్న సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యం, భద్రత మరియు శాంతి--భద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని నల్లగొండ జిల్లా పోలీసు శాఖ విస్తృత స్థాయిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి,దేవాదాయ శాఖ, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, వైద్య, విద్యుత్, పంచాయతీరాజ్, అగ్నిమాపక, ట్రాఫిక్ తదితర సంబంధిత శాఖల అధికారులతో కలిసి చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జాతర నిర్వహణ కాలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలతో సమగ్ర భద్రతా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఒక అడిషనల్ ఎస్పీ, 5 మంది డీఎస్పీలు, 20 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు మరియు మహిళ సిబ్బందితో కలిపి మొత్తం సుమారు 1000 మంది పోలీసు సిబ్బందిని వివిధ విధుల్లో నియమించినట్లు తెలిపారు

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా దర్శనం జరిగేలా క్యూలైన్ వ్యవస్థను పకడ్బందీగా ఏర్పాటు చేసి, క్రమబద్ధమైన రాకపోకల కోసం భారీ బ్యారికేడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సురక్షితంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, అవసరమైన చోట సహాయక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు.జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా నిర్వహిస్తూ, వాటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసి పరిస్థితిని క్షణక్షణం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలు జరగకుండా ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, పాత నేరస్థుల గుర్తింపునకు ఫేస్ రికగ్నిషన్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.మహిళలపై ఈవ్ టీజింగ్, అసభ్య ప్రవర్తన వంటి ఘటనలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రత్యేక షీ--టీమ్స్, సాదా దుస్తుల పోలీసులు, గస్తీ బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అలాగే జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను గుర్తించి, అవసరమైన చోట బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టామని, మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులు నిరంతరం విధుల్లో ఉంటారని వివరించారు.

భక్తులు పోలీసు శాఖకు సహకరించి, పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో జాతరను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్బి సి రాము,నార్కెట్పల్లి సీఐ నాగరాజు, నార్కట్పల్లి ఎస్సై విష్ణు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సమాచార హక్కు చట్టం బోర్డుల లోపాలు ?

- తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజ్ కుమార్ కురుమ

**ఎల్కతుర్తి జనవరి 23 (జనసముద్రం)**



గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఆర్టిఐ బోర్డులు తప్పనిసరి సమాచార హక్కు చట్టం ఉల్లంఘనలపై చర్యలు అవసరం అని రాజ్ కుమార్ సమాచార చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు.అన్ని ప్రభుత్వ కార్యాలయంలో సమాచారం హక్కు చట్టం బోర్డులు స్పష్టంగా అప్డేట్ చేసి ఉంచడం తప్పనిసరి అని చట్టం స్పష్టంగా పేర్కొంటుంది.అని రాజ్ కుమార్ అన్నారు. అయితే అనేక గ్రామ పంచాయతీలు.మండల కార్యాలయాలు. మున్సిపల్ కార్యాలయాలు.జిల్లా కార్యాలయంలో.ఆర్టిఐ బోర్డులు లేకపోవడం.పాత సమాచారం పి ఐ ఓ మొదటి అప్పిలేషన్ అధికారుల వివరాలుఇవ్వకపోవడం.చదవడానికి వీలులేని విధంగా బోర్డులు చేరిగిపోవడం.వంటి ఉల్లంఘనలు ప్రతి కార్యాలయంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి.సమాచార హక్కు చట్టంలోని కొన్ని అంశాలు 4 (1)(బా) ఏమంటుంది సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1)(బి) ప్రకారం 17 అంశాలు ప్రతి ప్రభుత్వ అధికారి (పబ్లిక్ అథరిటీ) తన నిధులు అధికారాలు పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ పేరు లేదా ఫస్ట్ అప్పిలేట్ అథరిటీ వివరాలు ఆర్టిఏ దరఖాస్తు విధానం. ప్రజలకు సులభంగా కనిపించే విధంగా ప్రదర్శించాలి. ఆర్టిఏ బోర్డులు పెట్టడం ఈ సెక్షన్ కింద తప్పనిసరి అధికారుల బాధ్యత.ప్రజలు అడగకముందే సమాచారం స్వచ్ఛందంగా (సుమోటో ) గా అందించాలి"ఆర్టిఐ బోర్డు పెట్టకపోవడం అంటే స్వచ్ఛంద సమాచార వెల్లడి చేయకపోవడమే. ఆర్టిఐ బోర్డు లేకపోవడం లేదా పాత సమాచారం ఉంచడం అంటే ప్రజల మౌలిక హక్కుల ఉల్లంఘన పరిపాలన నిర్లక్ష్యం ఇది చట్టపరంగా ఫిర్యాదు చేయదగిన అంశం. ఏ ఏ కార్యాలల్లో తప్పనిసరిగా ఉండాలి ఆర్టిఐ బోర్డులు తప్పనిసరిగా ఉండాల్సిన కార్యాలయాలు:

గ్రామపంచాయతీ కార్యాలయాలు మండల పరిషత్ (ఎంపీడీవో )కార్యాలయాలు. మున్సిపాలిటీ. కార్పొరేషన్ కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం, అన్ని శాఖల జిల్లా. రాష్ట్ర కార్యాలయాలు ప్రభుత్వం పాఠశాలలు. ఆస్పత్రులు. పి ఎస్ యు లు. ప్రస్తుత పి ఐ ఓ మొదటి అప్పిలేట్ అధికారుల వివరాలు తప్పనిసరిగా అప్డేట్ చేయాలి. సమాచార హక్కు చట్టం లోని సెక్షన్ 4 ఉల్లంఘనల పై చర్యలు తీసుకోవాలి. చట్టం అన్ని జిల్లాల కలెక్టర్లు పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టిఐ బోర్డ్ లేకపోతే లేదా తప్పుగా ఉంటే సమాచార హక్కు చట్టం సెక్షన్ 4 (1)(బి) కింద ఆర్టిఐ అప్లికేషన్. కలెక్టర్కు ఫిర్యాదు స్టేట్ ఇంప్రెషన్ కమిషన్కు కంప్లీట్ చేయవచ్చని చట్టం సూచిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని కార్యాలయంలో యూనిఫామ్ గా ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంస్థ కోరుతుంది.

# గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా సరస్వతీ పూజ కార్యక్రమం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

**జనసముద్రం న్యూస్ జనవరి 23**





మహబూబాబాద్ పట్టణ పరిధిలో వసంత పంచమి సందర్భంగాపట్టణంలోని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ఘనంగా సరస్వతీ పూజ జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేసారు. విద్యార్థులు సొంతంగా లక్ష్మనారాయణ, సరస్వతి పేర్లు వంటి పలు పదాలను వారి చేతులతో వ్రాయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాలలో ప్రతిష్ఠించిన సరస్వతీ మూర్తికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల డైరెక్టర్లు, చైర్మన్ గార్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులు సరస్వతీ మాత సన్నిధిలో జ్ఞానం, విద్య, వివేకం తదితర గుణాలు అందరికీ లేరగాలని కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 60 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ శ్రీ వేములపల్లి సుబ్బారావు గారు పాఠశాల డైరెక్టర్లు శ్రీ కొనకంచి రామకృష్ణ, కిరణ్ కుమార్, దేవేందర్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక, మాయ, మమత బృందం పాల్గొని విద్యార్థులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షమమే లక్ష్యంగా పథకాలు అమలు

**జనసముద్రం న్యూస్ జనవరి 23**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**

- సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- దివ్యాంగులకు ఉపకరణాలు
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- రైతులు దివ్యాంగులకు పరికరాల పంపిణీ



రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు వ్యవసాయ శాఖ స్రీ శిశు దివ్యాంగుల వృద్ధుల సంక్షమ శాఖల ఆధ్వర్యంలో వ్యవసాయ ఆధునీకరణ యంత్రాలు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని వేములవాడ మార్కెట్ యార్డ్ లో నిర్వహించగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

# బిజెపి పార్టీతోనే సుస్థిరపాలన

- జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి.

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**



ఆమనగల్ మున్సిపాలిటీ పార్టీ కార్యాలయంలో కల్వకుర్తి తాలూకా గౌడ్ సంఘం ప్రెసిడెంట్ చుక్క అల్లాజీ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గంగా రవిగౌడ్. నాయకులు శుక్రవారం భారతీయ జనతా పార్టీ బీజేపీ లో చేరారు.

వారికి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి . కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

మాట్లాడుతూ ఆమనగల్ మున్సిపాలిటీ గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేస్తామని తల్లోజు ఆచారి. ధీమా వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరు కూడా పార్టీ కోసం కష్టపడాలి ఎల్లప్పుడూ మీకు తోడుగా నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది.

కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నరసింహ, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ తల్లోజు విజయ్ కృష్ణ, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, బిజెపి నాయకులు పద్మ ప్రశాంత్, పంచ మల్లయ్య, బుచ్చయ్య, ముక్తాల వెంకటయ్య, జానయ్య, గోవర్ధన్, విష్ణు చారి, వడ్డే రాజు, ఎర్రవోలు రాజు పాల్గొనడం జరిగింది...

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 23, 2026:**

మంచిర్యాల జిల్లాలో చేపట్టిన ప్రభుత్వ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పది....

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా 4వ మహాసభలు...
- జర్నలిస్టుల జనయాత్ర ప్రారంభిస్తామని వెల్లడి
- ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షలు మామిడి సోమయ్య

**జనవరి 23 జనసముద్రం న్యూస్ తుంగతుర్తి**




సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ పాల్వాయి జానయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా వ్యవస్థాపక అధ్యక్షలు మామిడి సోమయ్య పాల్గొని దాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.....

ప్రభుత్వం ఏర్పడే రెండున్నర ఏళ్ళు అవుతున్న జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని నూతన అక్రిడేషన్లు గానీ ఆరోగ్య భద్రత కార్డ్స్ గాని ఉద్యోగ భద్రత ఏమి లేవని ఎద్దేవా చేశారు ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకోవాలని తెలియజేశారు ఇందిరమ్మ ఇల్లు రెండవ జాబితాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు లేదంటే ప్రభుత్వం మీద రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జన చైతన్య యాత్ర చేపట్టి ప్రభుత్వం గద్దె దింపే వరకు పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో... ఐజేఎఫ్ జాతీయ కార్యదర్శి అల్వాకుల దయానందం రాష్ట్ర కో కన్వీనర్లు బాబురావు శ్రీనివాసరావు ఖమ్మం జిల్లా అధ్యక్షలు సతీష్ చక్రవర్తి జిల్లా ఉపాధ్యక్షలు వంగాల వెంకన్న రాష్ట్ర అసోసియేట్ సభ్యులు ఓరుగంటి శ్రీనివాస్ వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు

# సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక అమ్మ ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానవంతులుగా ఎదగాలి

- గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నుల పంపిణీ

**ఎల్కతుర్తి జనవరి 23 (జనసముద్రం)**



ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు సరస్వతి జన్మదినం (వసంత పంచమి) పురస్కరించుకొని జిల్లా పరిషత్ హైస్కూల్ వల్బాపూర్ గ్రామంలో చదువుతున్న 41 మంది విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఇన్చార్జి, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ, సరస్వతీ దేవి జ్ఞానానికి ప్రతీక అని ఆమె ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానవంతులుగా ఎదగాలని తెలిపారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, మధుర మ్మ ట్రస్టు వారు వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు బుక్కులు, పెన్నులు ఇవ్వడం అభినందనీయమని ట్రస్ట్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వెంకట సుహాసిని, శోభారాణి, పద్మలత, కళ్యాణి, రమాదేవి, అఖిల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను మున్సిపల్ ఎన్నికలలో ఖచ్చితంగా అమలు చేయాలి,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 23, 2026:





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని శిక్షణలో నేర్చుకున్న అంశాలను కచ్చితంగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రకారం పారదర్శకంగా, నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది నియామకం, విధులు, ఎన్నికల సామగ్రి లభ్యత, పంపిణీ, ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటరు జాబితా ప్రదర్శన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ప్రచార కాల పరిమితులు, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ రోజు విధులు, బ్యాలెట్ బాక్సుల మూసివేత, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్లు, ఫారం--ఎ, ఫారం--బి, కుల ధృవీకరణ పత్రాలు, డిపాజిట్ రాయితీలు, అభ్యర్థులు సమర్పించవలసిన ఒరిజినల్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని, నామినేషన్‌కు సంబంధించిన లోపాలు, తిరస్కరణలుఎన్నికల నిబంధనల ప్రకారం స్పష్టంగా చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా అనుసరించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు విధులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు, అభ్యర్థులు ఫారం--ఎ, ఫారం--బి, ఒరిజినల్ పత్రాలు సమర్పించాల్సిన అంశాలపై వివరించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో సైతం సంబంధిత శాఖల పనులు యథవిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవే జీవన లక్ష్యం: మానవసేవే మాధవసేవ 10 ఏళ్ల సేవలకు ప్రతీకగా క్యాలెండర్ విడుదల

మల్కాజ్‌గిరి23జనవరి, జనసముద్రం న్యూస్



సేవే లక్ష్యంగా సామాజిక మాధ్యమమైన వాట్సాప్‌ను సేవా కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలనే ఆలోచనతో "మానవసేవే మాధవసేవ" పేరుతో 2016లో కుమ్మరి రాజు తన మిత్రుడు మహమ్మద్ రషీద్‌తో కలిసి వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్‌లోని తమ మిత్రులు, బంధువులను ఈ గ్రూపులో చేర్చుకొని, పేదలకు సహాయం, అవసరమైన వారికి తోడ్పాటు, సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ వస్తున్నారు. మానవసేవే మాధవసేవ గ్రూప్ ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తాము ఈ దశాబ్ద కాలంలో చేసిన సేవా కార్యక్రమాలు, వాటి ద్వారా అనేక మంది యువకులకు ప్రేరణ కలగాలనే ఉద్దేశంతో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించారు. ఈ క్యాలెండర్‌ను కుమ్మరి రాజు తన బాల్యమిత్రుడు సాయిబాబా, గ్రూప్ సభ్యులు మహమ్మద్ రషీద్, డాక్టర్ సుధాకర్, జంగాల శ్రీరామ్, యాదవుల సహకారంతో సిద్ధం చేయించారు. శుక్రవారం సాయి నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై శంకర్ చేతుల మీదుగా, ఆలయ ట్రస్ట్ సభ్యులు మరియు మానవసేవే మాధవసేవ ప్రతినిధుల సమక్షంలో క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, గ్రూప్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శంకర్, సాయిబాబా, మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, ఉదారి సత్యనారాయణ యాదవ్, అనిత, సక్కురి భాస్కరరావు, రెడ్డిపల్లి శ్రీనివాస్, యాదగిరి,తో పాటు సాయిబాబా ఆలయ ట్రస్ట్ ప్రతినిధులు:

కె. వెంకటేశం (సీనియర్ ట్రస్టీ),

పీ. ప్రభాకర్ (సీనియర్ ట్రస్టీ),

ఎం. నాగ సతీష్ (ట్రస్టీ),

బి. శ్రీనివాస్ శర్మ (మేనేజర్ -- సాయి సమాజ్ చారిటబుల్ ట్రస్ట్) తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు,

**●మంచిర్యాలమంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 23, 2026:





మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటుఎ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంచిర్యాల డి.సి.పి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలో 30 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశా లలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహణ.





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 23

మహబూబాబాద్ జిల్లా

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశానుసారంగా "మెగా పేరెంట్ టీచర్సు మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం గారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి శ్రీ సిహెచ్ మదర్ గౌడ్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేసి వారి బంగారు భవిష్యత్తు ను తీర్చిదిద్దడం కోసం ప్రతి కళాశాల లో డిజిటల్ బోర్డులను, ప్రాక్టికల్స్ మెటీరియల్స్ అందజేసి రాబోయే పోటీ పరీక్షల్లో ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు కూడా ప్రతిష్టాత్మకమైన కాలేజీలో సీట్లు సంపాదించే విధంగా అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం చే ప్రత్యేక తరగతులను నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి బడుగు, బలహీన వర్గాలు విద్యార్థులు ఎక్కువమంది ప్రభుత్వ కళాశాలలోనే చేరుతున్నారని గ్రహించిన కమిషనర్ గారు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా అంకితభావం, అనుభవం కలిగిన అధ్యాపక బృందం నిరంతరం విద్యార్థుల అభివృద్ధి కోరుతూ వారికి అవసరమైన విద్యను అందించడమే కాకుండా ఇంటర్మీడియట్ తర్వాత ఏ ఏ కోర్సులలో చేరితే త్వరగా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారో దానికి అవసరమైన సలహాలు,సూచనలు తెలియజేస్తూ విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తెలియజేస్తూ మన కళాశాల మహబూబాబాద్ డివిజన్లోని ఏకైక ప్రభుత్వ బాలికల కళాశాల అని, ఈ కళాశాలలో గతంలో చదివిన అనేకమంది విద్యార్థులు ప్రస్తుతం గర్వించదగ్గ స్థాయిలలో ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారని ఇప్పుడు చదివే వారు కూడా భవిష్యత్తులో అలాంటి స్థాయిలో ఉండాలని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిరోజు వారికి సరైన దిశలో మార్గదర్శనం చేస్తూ వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని దానికి నిదర్శనమే ఈరోజు ఈ కళాశాలలో 563 మంది విద్యార్థులు చేరడం అని తెలిపారు. కళాశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి సబ్జెక్టులు విజ్ఞానాన్ని సంపాదించే విధంగా తరగతులు బోధిస్తున్నామని, మానసిక స్థైర్యాన్ని పెంచడానికి సైకాలజిస్టులతో ప్రత్యేక సెమినార్లు నిర్వహించడం, మానసిక శారీరక దృఢత్వానికి ఆటలు, సామాజిక అవగాహన కొరకు, సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, ఎప్పటికప్పుడు ఆహ్లాదకరమైన వాతావరణ విద్యార్థులకు ఉండే విధంగా పరిసరాల పరిశుభ్రతను చేపడుతున్నామని, ఇలాంటి అన్ని వసతులు ఉన్న కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరి ప్రయోజకులు అయ్యే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై పునరాలోచన చేయాలి

**●యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీనవేని రాకేష్ యాదవ్**

జన సముద్రం న్యూస్ కోహెడ జనవరి 23 (కోహెడ ప్రసాదరావు)



నిరుపేదల సంక్షమం కోసం యూపీఏ ప్రభుత్వం 2005 లో రూపొందించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేరు మార్పు చేయడంపై యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధానకార్యదర్శి బీనవేని రాకేష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలోని కోహెడ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత యూపీఏ సర్కారు గ్రామీణ నిరుపేదల సంక్షమం కై పకడ్బందీగా ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని పేర్కొన్నారు. గాంధీ పేరును చెరిపేయాలనే ఉద్దేశం తో బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేసిందని విమర్శించారు. ఈ పథకం గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూలస్తం భంగా ఉందని, ఏటా దేశవ్యాప్తంగా ఐదు కోట్ల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని గుర్తు చేశారు. దీనివల్ల గ్రామాల్లో వలసలను తగ్గించడంతోపాటు పేద ప్రజలజీవన ప్రమాణాలు పెంచే వెసులుబాటు కలిగిందని తెలిపారు. గతంలో ఈ పథకం కింద నిధులను కేంద్రమే భరించేదని, కానీ, కొత్త చట్టం ద్వారా 40 శాతం బడ్జెట్లో కోత పెట్టి రాష్ట్రాల మీద భారం మోపుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీల హక్కులను కాలా రాస్తున్నారని అన్నారు.

గ్రామ సభల్లో కాదు.. ఢిల్లీలో నిర్ణయాలు ఏబీ జీ రామ్ జీ చట్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ చట్టం వల్ల కేంద్రం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందని తెలిపారు. గతంలో ఏ గ్రామంలోనైనా పని కోరే వీలు ఉండేదని, ప్రస్తుత చట్టం వల్ల కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఏడాది పొడవునా పని కల్పించే వారని, ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారని తెలిపారు. దీనివల్ల కూలీలకు పనులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పనులు గ్రామ సభలో నిర్ణయించగా ప్రస్తుతం డిల్లీ నిర్ణయంపై ఆధారపడి ఉంటాయని వివరించారు. పాత చట్టంలో గ్రామసభలు, పంచాయతీలు ఉపాధి పనుల కోసం ఖర్చులను నిర్ణయిస్తే ఇకపై పనులను, నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని చెప్పారు.

గతంలో పనులు గ్రామ ఆస్తులుగా ఉండగా నేడు కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయని వారు దుయ్యబట్టారు. దీనివల్ల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించి కూలీలను దోపిడీకి గురిచేసే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టంతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గడం, దళిత, ఆదివాసీ కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని వెల్లడించారు. కొత్త చట్టం వల్ల పంచాయతీలు కేవలం నిర్ణయాలు అమలుపరిచే సంస్థలుగా మారి స్థానిక పనులపై నిర్ణయాధికారాలను కోల్పోతాయన్నారు. వీబీ జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాకేష్ విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి,

**మత్తు పదార్థాల రవాణా వాడకంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలి, విద్యాసంస్థలు బహిరంగ ప్రదేశాలలో విస్తృత ప్రచారం కల్పించాలి, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.**

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 23



మహబూబాబాద్ జిల్లా, కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యా చరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లా స్థాయి నార్కోటిక్ , నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదు అవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నివా రణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచా రం వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్ర ణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవా లని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీ లించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికా రులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసు పత్రులు, మెడికల్ దుకాణాల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచిం చారు. చెడు అలవాట్లు వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు,బహిరంగ ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిరోధక చర్యలు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు, సంస్కృతిక సారధి సభ్యులచే, సోషల్ మీడియా ప్రింటర్ ఎలక్ట్రానిక్ ప్రతినిధుల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంటెలిజెన్స్ విభాగం వారు ఆర్టీసీ బస్సులు, ట్రైన్స్ తదితర ప్రదేశాలలో నిత్యం తనిఖీలు నిర్వహించి నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీను, కలెక్టరేట్ సూపర్డెంట్ రాజేష్, డాక్టర్ శ్రావణ్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కోసం వేములవాడ పట్టణంలో వాక్‌థన్ రన్ ఫర్ రోడ్ సేఫ్టీ 2 కె రన్

జనసముద్రం న్యూస్ జనవరి 23 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డి మల్ల నర్సయ్య



కలసి వాక్‌థన్ రన్ ఫర్ రోడ్ సేఫ్టీ పోస్టర్స్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

రోడ్డు భద్రత ట్రాఫిక్ నియమలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా వేములవాడ సబ్ డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఉదయం 07:00ఖఎ గంటలకు చెక్కపల్లి చౌరస్తా నుండి బలనగర్ కోర్టు గ్రౌండ్ వరకు నిర్వహిస్తున్న 2 కె రన్ లో ప్రజలు యువత విద్యార్థులు ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతా ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి అదనపు ఎస్పీ చంద్రయ్య సి ఐ వేంకటేశ్వర్లు ఆర్ ఐ లు రమేష్ సురేష్ ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ రాజు పాల్గొన్నారు. ప్రజలు యువత విద్యార్థులు ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో

# గొప్ప ఆయుధం.. ఓటు హక్కు..

**జిల్లా కలెక్టర్ కె హైమావతి**

**జన సముద్రం న్యూస్ కోహెడ జనవరి 23 : (కోహెడ ప్రసాదరావు)**

భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఈనెల 25న జరిగే ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బందితో ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా



ఓటు వేస్తామని ఓటర్ ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ హైమావతి చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశంలో స్వాతంత్రానికి పూర్వం కొన్ని ఉన్నత వర్గాలు మరియు ధనవంతులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని కానీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 25 జనవరి 1950 నాడు భారత రాజ్యాంగంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని దీని గుర్తుగా 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నార. తర్వాత ఓటు హక్కు వయసును 18 సంవత్సరాలకు సవరించి అమలు చేయడం జరిగిందని అన్నారు. ఏ దేశంలో లేని విధంగా భారత రాజ్యాంగం మనదేశంలో పౌరులకు స్వేచ్ఛను స్వాతంత్రాన్ని కల్పించిందని ఏ ఎన్నికలైనా కూడా ఓటు ప్రధాన పాత్ర పోషిస్తది కాబట్టి పౌరులందరూ తమకు నచ్చిన, సమాజానికి మేలు చేసే వ్యక్తులను ఎన్నుకోవడానికి ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని, ఓటు హక్కు ప్రాధాన్యతను ఇతరులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మైనారిటీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**●మైనారిటీ కాలేజీ ప్రిన్సిపల్ ఉమా రెడ్డి వెల్లడి**

**జనవరి 23 జన సముద్రం న్యూస్ తుంగతుర్తి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో 2026 బి27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి కి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ ఉమా రెడ్డి తెలిపారు, శుక్రవారం పాఠశాలలో మైనారిటీ నాయకులతో కలిసి ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు, తమ పాఠశాలలో ఐదవ తరగతిలో 80 సీట్లు ఉండగా అందులో 52 సీట్లు మైనార్టీలకు మిగతా సీట్లు నాన్ మైనార్టీ కి కేటాయించినట్లు తెలిపారు, 6,7,8 తరగతులలో బ్యాక్లాగ్ సీట్లు ఉన్నాయని అవి కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు, అంతేకాక జూనియర్ కళాశాలలో ఎం ఇ సి,



సీఈసీ, కోర్సులు ఉన్నాయని 40 సీట్లలో 28 సీట్లు మైనార్టీ విద్యార్థులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు, మైనారిటీ విద్యార్థులతో పాటు ఇతర వర్గాల విద్యార్థులకు కూడా కొన్ని సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు, అర్హులైన వారందరూ నేటి నుండి సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు, ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు హాస్టల్ వసతి భోజనం, యూనిఫామ్ దుస్తులు, పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు, అర్హులైన మైనారిటీ విద్యార్థులు నేరుగా పాఠశాలకు వచ్చి సీటు రిజర్వ్ చేసుకోవచ్చని లేదా ఫోన్ నెంబర్



9908380590,7995057967 లో సంప్రదించ వచ్చని తెలిపారు, అంతకుముందు శుక్రవారం నమాజ్ సందర్భంగా స్థానిక మసీదులో మైనార్టీ నాయకులు మైనార్టీ గురుకుల ప్రవేశాలకు సంబంధించి పోస్టర్లు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో.... కళాశాల అధ్యాపకులు షేక్ హబీబ్. టి లక్ష్మణ్, సిహెచ్ చిరంజీవి, పి రాంబాబు, ఆర్ వెంకటేశ్వర్లు, తో పాటు మైనారిటీ నాయకులు...... మత గురువు మౌలాన అబ్దుల్ ఆహాద్, ఎండి జాన్, షేక్ లాల్, అలీ సాబ్, షేక్ అన్వర్, అబ్దుల్లా, కరీం, వహీద్, సిద్ధిక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

**●అనంతసాగర్ లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు**

**●జనసముద్రం న్యూస్ కోహెడ**

**జనవరి 23: (కోహెడ ప్రసాదరావు)**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ శుద్ధ పంచమి రోజున సరస్వతి జన్మదినోత్సవాన్ని నిర్వహిస్తారు. జిల్లాలోని అనంతసాగర్ లో కొలువైన వీణపాణి సరస్వతీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంత పంచమి ప్రతిష్ట దినం పురస్కరించుకొని మూడు రోజులపాటు జరిగే



ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున శ్రీ సరస్వతి జన్మదినోత్సవం పురస్కరించమని పంచామృత మహాభిషేకము,చతు షష్టి ఉపచార పూజలు హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ పాలకుర్తి రామమూర్తి చే కార్మిక ప్రవచనము, కుమారి సాయి రాజశ్రీ నృత్య నీరాజనం జరిగింది. జిల్లా కలెక్టర్ కె హైమావతి క్షత్రంలో సరస్వతిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ శనివారం నాటి ప్రత్యేక పూజా కార్యక్రమాల తో ఉత్సవాలు ముగియనున్నాయని ఆలయ పూజారి బ్రహ్మశ్రీ నరసింహ రావు శర్మ తెలిపారు. అలాగే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాల్ని సహితం నిర్వహించారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో సరస్వతి ఉత్సవాలను నిర్వహించారు. పిల్లలకు సరస్వతి పూజా కార్యక్రమాలను నిర్వహింపజేసి మిఠాయిలు పంచారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో పలు ఆలయాల్లో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించగా పలువురు ఆలయాల్ని సందర్శించి తమ పిల్లలచే అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించకున్నారు.

# మహాలక్ష్మ ధర్మశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**.. శ్రీ లక్ష్మ గణపతి హెూమం**

**... పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ మహాలక్ష్మ ధర్మశాలలో ధర్మశాల కమిటీ చైర్మన్ మంచి కంటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మ గణపతి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హెూమములో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు, ధర్మశాల కమిటీ సభ్యులు, మహిళలు. వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ధర్మ శాల చైర్మన్ ఎమ్మెల్యేను



పట్టు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 50 సంవత్సరాల క్రితం ఎంతో వైభవంగా వీరాజిల్లిన ధర్మశాలకు పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ వ్యాపార, ఇతర పనుల నిమిత్తం భువనగిరి కేంద్రానికి వచ్చే వ్యాపారులకు ప్రజలకు ఆశ్రయం కల్పించిన ధర్మశాల గత పాలకులు పట్టించుకోకపోవడంతో క్షణ దశకు చేరుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధర్మశాల భవనాన్ని, మహాలక్ష్మ ఆలయాన్ని నిర్మిస్తామన్నారు. ధర్మశాల కమిటీ ఆ దిశగా ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తూ ప్రభుత్వ సహకారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కు పెన్నులు పంపిణీ చేశారు. వసంత పంచమి వేడుకలకు విచ్చేసిన, గ్రంథలయ జిల్లా చైర్మన్ ఆఫీస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోతన ప్రమోద్ కుమార్, టిపిసిసి మాజీ నెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కూర వెంకటేష్, మాజీ అధ్యక్షులు కుక్కదూగు సోమయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, వర్తకులకు ధర్మశాల కమిటీ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

# ఇలియాస్ మొహమ్మద్ ఆధ్వర్యంలో అనంతారం ప్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువ నాయకుడు ఇలియాస్ మొహమ్మద్ ఆధ్వర్యంలో అనంతారం



ప్రీమియర్ లీగ్ ప్రారంభం ముఖ్య అతిథులుగా హాజరైన రూలర్ సీఐ చంద్రబాబు, రూలర్ ఎస్ ఐ గ్రామ సర్పంచ్ నాయకులు కొండల్ రెడ్డి వెంకటేష్ అధికారులు ఇతర రాజకీయ నాయకులు తదితరులు పాల్గున్నారు.

# శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సహిత శ్రీ త్రిశక్తి మహా గాయత్రి మందిర తృతీయ వార్షికోత్సవము మరియు జ్ఞానప్రస్థం ద్వితీయ వార్షికోత్సవము





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

శుక్రవారం వసంత పంచమి రోజున భువనగిరి ఆండాళ్ నగర్ డాల్ఫిన్ హెూటల్ ఎదురుగా నిర్మించిన శ్రీ సంతాన నాగేంద్ర స్వామి సహిత శ్రీ విశక్తి మహా గాయత్రి మందిర తృతీయ వార్షికోత్సవంలో పాటు జానపద ద్వితీయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభ అనిల్ కుమార్ రెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు సమాజ సేవకు అంకిత మైన అమ్మవారి మందిరం మరియు ధ్యానప్రస్థ కృషి చాలా విశేషం సుదూర ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఉదయం 9 గంటల నుండి మూలమూర్తి పూజలు కలశ స్థాపన ఆవాహిక దేవత ఆహ్వానము, స్థాపిత దేవత ఆహ్వానము, పూర్ణాహుతి, ఆశీర్వచనము, భోజన ప్రసాద వితరణ జరిగినది. హైదరాబాదు నుండి ప్రత్యేకంగా మహిళలు సామూహిక లలిత పారాయణ కార్యక్రమము చేశారు ఈ కార్యక్రమంలో గురూజీతో పాటు శ్రీ గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు శ్రీ చందుపట్ల వెంకటేశ్వరరావు, అధ్యక్షులు శ్రీ డాక్టర్ రాధాకృష్ణమూర్తి, గౌరవ సభ్యులు సత్యనారాయణ, శ్రీ భాస్కరరావు, శ్రీమతి జయలక్ష్మ, బి శ్రీనివాస్ రావు శర్మ పాల్గొన్నారు ఈ కార్యక్రమం గౌరీభట్ల రామకృష్ణ శర్మ సిద్ధాంతి గారి వైదిక నిర్వహణలో జరిగినది.


# తుంగతుర్తి మైనారిటీ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

**●మైనారిటీ కాలేజీ ప్రిన్సిపల్ ఉమా రెడ్డి వెల్లడి**

**జనవరి 23 జన సముద్రం న్యూస్ తుంగతుర్తి**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాలలో 2026 బి27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి కి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఏ ఉమా రెడ్డి తెలిపారు, శుక్రవారం పాఠశాలలో మైనారిటీ నాయకులతో కలిసి ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు, తమ పాఠశాలలో ఐదవ తరగతిలో 80 సీట్లు ఉండగా అందులో 52 సీట్లు మైనార్టీలకు మిగతా సీట్లు నాన్ మైనార్టీ కి కేటాయించినట్లు తెలిపారు, 6,7,8 తరగతులలో బ్యాక్లాగ్ సీట్లు ఉన్నాయని అవి కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు, అంతేకాక జూనియర్ కళాశాలలో ఎం ఇ సి, సీఈసీ, కోర్సులు ఉన్నాయని 40 సీట్లలో 28 సీట్లు మైనార్టీ విద్యార్థులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు, మైనారిటీ విద్యార్థులతో పాటు ఇతర వర్గాల విద్యార్థులకు కూడా కొన్ని సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు, అర్హులైన వారందరూ నేటి నుండి సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు, ఎంపికైన విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు హాస్టల్ వసతి భోజనం, యూనిఫామ్ దుస్తులు, పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు, అర్హులైన మైనారిటీ విద్యార్థులు నేరుగా పాఠశాలకు వచ్చి సీటు రిజర్వ్ చేసుకోవచ్చని లేదా ఫోన్ నెంబర్ 9908380590,7995057967 లో సంప్రదించ వచ్చని తెలిపారు, అంతకుముందు శుక్రవారం నమాజ్ సందర్భంగా స్థానిక మసీదులో మైనార్టీ నాయకులు మైనార్టీ గురుకుల ప్రవేశాలకు సంబంధించి పోస్టర్లు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో.... కళాశాల అధ్యాపకులు షేక్ హబీబ్. టి లక్ష్మణ్, సిహెచ్ చిరంజీవి, పి రాంబాబు, ఆర్ వెంకటేశ్వర్లు, తో పాటు మైనారిటీ నాయకులు...... మత గురువు మౌలాన అబ్దుల్ ఆహాద్, ఎండి జాన్, షేక్ లాల్, అలీ సాబ్, షేక్ అన్వర్, అబ్దుల్లా, కరీం, వహీద్, సిద్ధిక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు


# మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూర్ విజయలక్ష్మ రెండోసారి నియమతులు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 23**

**మహబూబాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**

తెలంగాణ రాష్ట్రం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ జిల్లా పోస్టులు కొన్ని మహిళలకు కొంతమంది మహిళలకు నియమించడం జరిగింది. అందులో భాగంగా సంతరణంలో రివ్యూ మీటింగ్ నిర్వహించి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునావత్ రాధా అధ్యక్షతనలో మహిళా కాంగ్రెస్ లో మరి ఒకసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నూర్ విజయలక్ష్మ నూతనంగా రెండోసారి నియమతులు నియమించినందుకు వారికి రాష్ట్ర అధ్యక్షురాలు కి ఇన్చార్జి కి జిల్లా ప్రెసిడెంట్ కి అధ్యక్షురాలు కి అందరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను



# బయ్యారం మండలంలోని వివిధ గ్రామాలలో



**సారాయి స్థావరాలపై దాడులు**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 23**

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బయ్యారం మండలంలోని రామచంద్రపురం కొత్త తండా మరియు పీకిలి తండాలలోని సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. మీరు తిన్నారా ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి పది లీటర్ల సారాయి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి తదుపరి వారిని తాసిల్దార్ బయ్యారం ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ మౌనిక, ట్రైనీ ఎక్సైజ్ ఎస్సై షరీఫ్, హెడ్ కానిస్టేబుల్ మధు మరియు కానిస్టేబుల్ రాజు పాల్గొన్నారు.



ముద్దాయిల వివరాలు :

గట్ల వరలక్ష్మ గ్రామం పేరు రామచంద్రపురం.
దేవి సునీత గ్రామం పేరు రామచంద్రాపురం.
ఈసం లక్ష్మ గ్రామం పేరు రామచంద్రాపురం
గుగులోతు ధ్వాలి గ్రామం పేరు కొత్త తండా
గుగులోతు హచ్చి గ్రామం పేరు కొత్త తండా

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం,జనవరి 24,2026

## రాయచోటి మెగా రక్తదాన శిబిరంలో ఒంటిమిట్ట టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జనవరి 23:**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం రాయచోటి పట్టణంలో మెగా స్థాయిలో మండపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బ్లడ్ క్యాంప్ కు భారీ స్థాయిలో యువకులు విద్యార్థులు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదాన శిబిరంలో రక్తాన్ని డొనేట్ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క పిలుపుతో ఊహించని విధంగా వేలాదిమంది యువకులు, విద్యార్థులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని రక్తదాన శిబిరాన్ని సూపర్ సక్సెస్ చేశారని రాంప్రసాద్ రెడ్డి
ఈ సందర్భంగా అందరికీ అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మంత్రి ఆహ్వానం మేరకు ఒంటిమిట్ట మండలం నుండి మండల టిడిపి సీనియర్ నాయకుడు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య సీనియర్ నాయకులు ఈశ్వరయ్య పామూరు సుబ్రహ్మణ్యం, గంగ పేరూరు కృష్ణారెడ్డి, ఒంటిమిట్ట యువ నాయకులు పత్తి కృష్ణ రేవిళ్ల ముని శంకర్ మఠం రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## చెక్ పోస్ట్ ను ఆకస్మిత తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్య శ్రీ





**(మైలవరం) జనవరి 23: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం,గణపవరం, క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను ఆకస్మిత తనిఖీ చేసిన మైలవరం ఏఎంసీ చైర్మన్ పొనకళ్ళ నవ్యశ్రీ.ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద డ్యూటీలు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది.మార్కెట్ ఫీజు పెంచే విధంగా బాధ్యతాయుతంగా వాహనాలను ఆపుతూ మార్కెట్ ఫీజు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య,జనసేనపార్టీ మైలవరం మండల సెక్రెటరీ కూసుమంచి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి వృషభ రాజములు రాష్ట్రానికి గర్వకారణం. అని చెప్పిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.**





**(మైలవరం) జనవరి 23: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
పోటీలు తిలకించిన మంత్రి కొల్లు రవీంద్ర , ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ . ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన ఒంగోలు జాతి వృషభ రాజములు రాష్ట్రానికి గర్వకారణమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్. పేర్కొన్నారు. ఇటువంటి పోటీలు సంప్రదాయ సంస్కృతిని పరిరక్షించడమే కాకుండా, పశు పోషణరంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తాయన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు , 30వ వర్ధంతిని. పురస్కరించుకుని చిలకలూరిపేట శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, ఆధ్వర్యలో ఒంగోలు జాతి వృషభ రాజములు బలప్రదర్శన పోటీలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఏపీ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ , మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొని పోటీలు తిలకించారు.
ఎడ్లపందాల్లో విజయం సాధించిన యజమానులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.
గుంటూరు మిర్చి మార్కెట్ యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు , మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ , స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అడుగూ అడుగునా ప్రమాదాలనూ నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్న పోలీస్ శాఖ.



**(మైలవరం )జనవరి 23: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**
శ్రీ ఎస్ వి రాజశేఖర్ బాబు ,సిపి, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్, షేరీనా బేగం,డీసీపీ ట్రాఫిక్ విజయవాడ,వారి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ ఏసిపి,రామచంద్ర , చౌరవతో, ఇబ్రహీంపట్నం, ట్రాఫిక్ ఆర్ ఐ కృష్ణ, ఆర్, ఎస్సై లక్ష్మణ్, లా అండ్ ఆర్డర్, ఎస్సై, భువనగిరి రాజూ, వారి సిబ్బందితో కలిసి, ద్విచక్ర వాహనదారులకు పాదచారులకు హెల్మెట్ ధరించకపోతే జరిగే నష్టాలనూ గురించి వివరిస్తూ వాహనదారులతో మాటామంతి కలుపుతూ వారికి హెల్మెట్ ధరించకపోతే జరిగే ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలను ద్విచక్ర వాహనదారులను ఆపి కుటుంబ పెద్దను కోల్పోతే రక్తసంబంధీకులు కుటుంబీకులు ఏ విధంగా ఇబ్బందులకు గురవుతారు అనే విధంగా వాహనదారులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్, సిబ్బంది మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ



**అర్ధవీడు జనవరి 23 (జనసముద్రం న్యూస్)**
అర్ధవీడు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేపట్టారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దారు శ్రీ సి.ఎస్. నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ, ఓటు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండల ఎంఈఓ, ఎంపీడీఓ, వెలుగు విభాగం అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు మంగళగిరి లో కొనసాగిన పార్టీ బలోపేత శిక్షణ తరగతులు





**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 23;**
మంగళగిరి జాతీయ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణ తరగతులు రెండవ రోజైన శుక్రవారం కూడా కొనసాగాయి. ఈ శిక్షణ తరగతుల్లో పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**- పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**
**- 99 మంది లబ్ధిదారులకు రూ.46 లక్షల 61,221 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ**

**గన్నవరం నియోజకవర్గం**
**ఇంచార్జ్ జనసముద్రం ప్రతినిధి సురేష్**
గన్నవరం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల కోసం సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 3 వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు పెద్ద ఎత్తున కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. అనంతరం రూ.46 లక్షల 61,221 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను 99 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ 43 ఏళ్ల వయస్సులోనే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పన లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ దావోస్‌లో పర్యటిస్తున్నారని, జన్మదినం నాడుకూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం విదేశీ పర్యటనలో ఉన్నారని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ విగ్రహాన్ని త్వరలోనే మంత్రి నారా లోకేష్‌తో కలిసి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ కుటుంబంతో తమ కుటుంబానికి అనుబంధం ఉందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో 91,413 ఓట్ల భారీ మెజారిటీతో నారా లోకేష్ విజయం సాధించారని, తెలుగుదేశం పార్టీ గతంలో గెలవని నియోజకవర్గం నుంచే గెలిచి చూపించారని అన్నారు. యువగళం పాదయాత్ర అనంతరం నారా లోకేష్‌లో నాయకత్వంలో స్పష్టమైన మార్పు కనిపించిందని వ్యాఖ్యానించారు. పాదయాత్ర చేస్తాను అంటున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన పాదయాత్ర ను అమరావతి నుంచే ప్రారంభించాలని సూచించారు. నారా లోకేష్ రాష్ట్రానికి గూగుల్ వంటి అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. గత ఐదేళ్ల పరిపాలనలో జగన్మోహనరెడ్డి రాష్ట్ర అభివృద్ధికి ఏమి చేశారో చెప్పగలరా అంటూ నిలదీశారు. నారా లోకేష్‌తో కూడా జగన్మోహనరెడ్డి పోటీ పడలేదని విమర్శించారు. గతంలో జగన్మోహనరెడ్డి తన ఫోటోతో పాస్‌బుక్స్ ఇచ్చారని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో పాస్‌బుక్స్ అందిస్తోందని తెలిపారు. తాను ప్రతి క్షణం గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి కోసమే పని చేస్తున్నానని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భారీ చోరీ కేసును ఛేదించిన కారంపూడి సిఐ శరత్ బాబు, ఎస్ఐ వాసు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**కారంపూడి, జనవరి 23;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని నరమాలపాడు గ్రామ శివారులో ఇటీవల 13 కేజీల వెండి, రూ. 30 లక్షల భారీ చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి గ్రామానికి చెందిన కలపవాయి నాగ సాంబశివరావు ఫిర్యాదు మేరకు.. ఈనెల 17వ తేదీన సాయంత్రం 3గంటల సమయంలో మాచర్ల నుండి కారంపూడి మీదుగా పిడుగురాళ్లకు కారులో తీసుకువెళ్తున్న కలపవాయి నాగ సాంబశివరావు గుమస్తా కోటేశ్వరావు కుమారుడు అనిమిశెట్టి సాయి వెంకటేష్, తిరుమల వాసు నరమాలపాడు గ్రామ శివారులో ఆగి భోజనం చేస్తున్న సమయంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు కారు అద్దాలు పగలగొట్టి 13 కేజీల సిల్వర్, రూ. 30 లక్షల డబ్బులను దొంగలించారు. దీంతో కలవాయి నాగ సాంబశివరావు కారంపూడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి.. విచారణ ప్రారంభించి ఐదుగురు నిందితులను పిడుగురాళ్లలోని తమ నివాసం వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ శరత్ బాబు, ఎస్సై వాసు గురువారం మీడియా సమావేశం లో తెలిపారు. ఏ1 గా బొమ్మినేడి శ్రీనివాసరావు, ఏ2 గా అనుముల శెట్టి సాయి వెంకటేష్, ఏ3 గా కందుకూరి నాని, ఏ4 గా పెళ్లూరి ఆంజనేయులు, ఏ5 గా మొగిలి అఖిల్ అనే ముద్దాయిలను
పోలీసులు గురువారం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఐదుగురు ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై .. కష్టపడి పనిచేసి డబ్బులు సంపాదించలేక .. తేలికగా డబ్బులు సంపాదించాలని పథకం ప్రకారం..
ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే నిందితుల వాడిన మూడు బైక్ లను, సెల్ ఫోన్ లను సీజ్ చేయడం జరిగిందని వెల్లడించారు. అనంతరం వారిని గురజాల కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో సిబ్బంది పాత్ర ఎంతగానో ఉందని సిఐ మీడియా కు తెలిపారు.

## వైయస్ ఆర్ సిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయండి







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 23 జనవరి:**
వైయస్ ఆర్ సిపి సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, రాబోయే రాజకీయ సవాళ్లకు సమర్థంగా ఎదుర్కోవడానికి సిద్ధమవడమే లక్ష్యంగా పార్టీ అదిష్టనం ఆదేశాల మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సంస్థాగత నిర్మాణం చేపట్టడం జరిగింది..
పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నిమ్మనపల్లి మండలంలో సమావేశాన్ని నిమ్మనపల్లె పార్టీ అబ్జర్వర్ షమీమ్అస్లాం ఆధ్వర్యంలో నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు కొమ్మేపల్లిశ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మనపల్లి మండల పరిశీలకులు షమీమ్ అస్లాం పరిచయం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణం పరిశీలకులు షమీమ్ అస్లాం ఆధ్వర్యంలో నేటి నుండి జరుగుతోందని, నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని సూచించారు.
అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు మరింత పటిష్టంగా తీర్చిదిద్దే దిశగా సమాయత్తం కావడమే సమావేశ ముఖ్య ఉద్దేశం అన్నారు. మండల కమిటీల నియామకాలకు సంబంధించి చేపడుతున్న ప్రక్రియను సవివరంగా వివరించారు.
పార్టీ నిర్మాణంవ్యవస్థబద్ధంగా, పారదర్శకంగా జరగనున్నట్లు స్పష్టం చేశారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావడం ఖాయమని అందుకు పార్టీ బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని వివరించారు.
పునాదులు గట్టిగా వున్నప్పుడే పార్టీ బలంగా వుంటుంది. గ్రామ స్థాయిలో పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గుర్తించి, వారికి భాద్యతలు అప్పగించే దిశగా గ్రామస్థాయిలో
సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని వెల్లడించారు. ప్రజలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను వైసిపి నాయకులు, కార్యకర్తలు అందించి పుచ్చుకొని గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి నగదు రూపంలో లబ్ది చేకూర్చే చర్యలు కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేపట్టిందని నొక్కి చెప్పారు. ప్రజలకు ఇదే విషయాన్నిమళ్ళీ,మళ్ళీతెలియజేయాలనిసూచించారు. జగన్ 2.0 లో కార్యకర్తలకే అధిక ప్రధాన్యత వుంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో రెడ్డి శేఖర్ రెడ్డి ఆర్ ఐ రమణ రెడ్డి యువ నాయకులు రవితేజ కోర్లకుంట దాము వేముల రెడ్డి శివ కృష్ణ హేమంత్ జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మెటీరియల్ బహుకరణ

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 23.**
మాచర్ల నియోజకవర్గం లోని విజయపురి సౌత్ లోనీ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బిగ్ హెల్ప్ సంస్థ చైర్మన్ షేక్ చాంద్ పాషా 14 వేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ మెటీరియల్ పాఠశాలకు అందజేశారు.
విద్యార్థులు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఉల్లాసంగా ఉన్నప్పుడే విద్యార్థులు మంచిగా
చదువుకోగలరు అన్న ఉద్దేశంతో బిగ్ హెల్ప్ సంస్థ స్పోర్ట్స్ మెటీరియల్ ను విద్యార్థులకు బహుకరణ కొరకు పాఠశాలకు అందజేశారు.
సుమారు బిగ్ హెల్ప్ సంస్థ దత్తత తీసుకున్న 55 పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపినట్లు తెలిపారు. బిగ్ హెల్ప్ సంస్థ చైర్మన్ కీ పాఠశాల
ప్రధానోపాధ్యారాయలు డి. జ్యోతి మరియు బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కోట్ల కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు చాంద్ పాషా కి కృతజ్ఞతలు తెలిపారు.



## రాజంపేట రక్త దాన శిబిరంలో ఒంటిమిట్ట టిడిపి నాయకులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 23:**
రాష్ట్ర ఐ.టీ. & విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజంపేట ఇంచార్జి చమర్తి. జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరం రాజంపేట లోని టీడీపీ ఆఫీస్ దగ్గర ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఒంటిమిట్ట మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మండల టీడీపీ ఎస్. సి. సెల్ అధ్యక్షుడు వి.
నరసింహులు, కార్యదర్శి బి. గోవిందు, సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న సీఎం చంద్రబాబు కు స్వాగతం పలికిన యార్లగడ్డ

**కృష్ణాజిల్లా గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**



దావోస్ పర్యటనను ముగించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు ఉదయం ఉండవల్లికి చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా ఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, సహచర మంత్రులు, శాసనసభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి దావోస్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు.

నాలుగు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో సీఎం చంద్రబాబు 36కి పైగా కీలక సమావేశాల్లో పాల్గొన్నారని యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ప్రపంచ స్థాయి పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రతినిధులతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. ఈ దావోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే దిశగా కీలక ముందడుగు పడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా నిలిపే లక్ష్యంతో చేపట్టిన సీఎం దావోస్ పర్యటన విజయవంతమైందని ఎమ్మెల్యే యార్లగడ్డ తెలిపారు.

# నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ





**అర్ధవీడు జనవరి 23 (జన సముద్రం న్యూస్)**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులకు మాజీ టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి వెంకటేశ్వర్లు స్టేషనరీ, బిస్కెట్లు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 23 జనవరి :**

మదనపల్లి పట్టణం చిత్తూరు బస్టాండ్ కూడలి నందు లోకేష్ జన్మదిన వేడుకలో భాగం గా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ భాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు అనంతరం షాజహాన్ భాషా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఏకైక నాయకుడు నారా లోకేష్ అని ఆయన కొనియాడారు అనంతరం లోకేష్-యువసేన వ్యవస్థాపకుడు కంచర్ల చింటూ మాట్లాడుతూ యువతకు ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక నాయకుడు లోకేష్ బాబు అని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆచారి,జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు,రాటకొండ మధుబాబు,అన్వర్ భాషా,పెరవలి మధు,ఉషారాణి,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం ద్విచక్ర వాహన ర్యాలీని విజయవంతం చేయండి:జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 23 :**

37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం 2026 కార్యక్రమాలలో భాగంగా రేపు అనగా 24.01.2026 (శుక్రవారం) ఉదయం 9.30 గంటలకు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీని అన్నమయ్య జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి కే. ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ ద్విచక్ర వాహన ర్యాలీ శివాలయం జంక్షన్ (చెక్‌పోస్ట్ సర్కిల్) నుండి ప్రారంభమై బంగ్లా జంక్షన్ వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమానికి రాయచోటి డిఎస్పీ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

# నాగార్జున సాగర్‌లో మెగా కామర్స్ కాన్క్లేవ్

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , జనవరి 23**





ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ , నాగార్జున సాగర్‌లో జనవరి 24, 2026న మెగా కామర్స్ కాన్క్లేవ్2026ను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీ ఆర్ డి సి కామర్స్ అలుమ్ని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ఐ సి స్ ఐ మాజీ అధ్యక్షులు దాట్ల హనుమంతరాజు, ఐ సి ఎం ఎ ఐ సదర్న్ రీజియన్ కౌన్సిల్ మెంబర్ వినయరంజన్, ఐ సి ఏ ఐ స్ ఆర్ సి సభ్యులు త్రుపతయ్య అతిథులుగా హాజరుకానున్నారు. అలాగే, కామర్స్ విభాగానికి చెందిన సీనియర్ లెక్చరర్లు ప్రత్యేక అతిథులుగా పాల్గొని, వారికి సత్కారం నిర్వహించనున్నారు.

కాలేజీ పూర్వ విద్యార్థులు దేశమంతటా, ప్రపంచమంతటా విశిష్ట స్థానాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో, కామర్స్ విభాగం పూర్వ విద్యార్థులు తమ గురువులతో, స్నేహితులతో, జూనియర్లతో మళ్లీ కలుసుకునే అందమైన సందర్భంగా ఈ మెగా కామర్స్ కాన్క్లేవ్ నిలవనుంది. అనుభవాల పంచకం, స్నేహ బంధాల పునరుద్ధరణతో పాటు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది.

వాణిజ్య విద్య, వృత్తిపరమైన అవకాశాలు, పరిశ్రమలతో అనుసంధానం అంశాలపై చర్చలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# ఆ దారి ప్రజల కోసమే టీడీపీ నాయకుడి కోసం కాదు - బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ వివరణ



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,జనవరి23:**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గంలో బిక్కవోలు ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడను పగలకొట్టి టీడీపీ నాయకుడి కోసం దారి ఏర్పాటు చేశారన్న ఆరోపణలను బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ ఖండించారు.

సుమారు నాలుగు వేల మంది నివసించే ఈ ప్రాంత ప్రజలు, ఆసుపత్రికి వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని, గతంలో ఉన్న దారిని మళ్లీ ఏర్పాటు చేయాలని కోరిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె తెలిపారు. ప్రజల విజ్ఞప్తికి విలువ ఇచ్చి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అనుమతితోనే ఈ దారి ఏర్పాటు చేశామని, ఇది ఏ ఒక్క నాయకుడి వ్యక్తిగత లాభం కోసం కాదని స్పష్టం చేశారు. ఓపీ సేవలు ఉన్న సమయంలో మాత్రమే ఈ గేటును తెరిచి ఉంచుతామని, అనంతరం మూసివేస్తామని చెప్పారు. అలాగే త్వరలోనే మండల నిధులతో ఇక్కడ శాశ్వత గేటు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఎంపీపీ సుమ, ఆసుపత్రికి రెండు గేట్లు ఉండటం అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగకరమని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ కూల్చివేత - టీడీపీ నేతల దౌర్జన్యానికి నిలువెత్తు నిదర్శనంగా బిక్కవోలు ఘటన

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,కర్రిదుర్గారెడ్డి,జనవరి:23**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో కూటమి పాలనలో ప్రభుత్వ ఆస్తులకే రక్షణ లేకుండా పోయింది అని మాజీ ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర విమర్శలు చేసారు.

బిక్కవోలు గ్రామంలో సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భద్రత పూర్తిగా ప్రశ్నార్థకంగా మారిందని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి రక్షణ కవచంలా ఉన్న ప్రహరీ గోడను తెలుగుదేశం పార్టీకి చెందిన నేత చిట్టిబాబు అక్రమంగా కూల్చివేసి, తన ఇంటికి వెళ్లేందుకు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణం గుండా రహదారిని నిర్మించుకోవడం కూటమి పాలనలో నెలకొన్న అరాచకపాలనకునిదర్శనమని ఆయన మండిపడ్డారు.

బిక్కవోలు ప్రభుత్వ ఆసుపత్రి సువిశాలమైన ఖాళీ స్థలంతో పాటు చుట్టూ బలమైన ప్రహరీ గోడతో ఉండగా, తూర్పు వైపున ప్రధాన రహదారి, పడమర వైపున టీడీపీ నేత చిట్టిబాబు నివాసం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే అతని ఇంటి నుంచి ప్రధాన రహదారికి సీసీ రోడ్డు ఉన్నప్పటికీ, అధికార బలంతో ప్రభుత్వ ఆస్తిని ఆక్రమించి, ఆసుపత్రి మధ్యలో నుంచే అక్రమంగా కొత్త మార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు.





ఎటువంటి అనుమతులు లేకుండా పట్టపగలే సిల్టు మట్టిని తరలిస్తూ, ఆసుపత్రి గ్రౌండ్‌ను చీల్చుకుంటూ అడ్డగోలుగా రహదారి నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ కూల్చివేత జరుగుతుంటే ఒక్క అధికారి కూడా స్పందించకపోవడందురదృష్టకరమనివ్యాఖ్యానించారు.

ఈ అక్రమ రహదారి వల్ల ఆసుపత్రి ఆవరణలోకి ఎవరికైనా నిర్బంధం లేకుండా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడిందని, దీని కారణంగా రోగుల భద్రతతో పాటు రాత్రివేళ విధులు నిర్వహించే వైద్యులు, నర్సులు, సిబ్బంది ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలోనే భద్రత లేకపోతే ప్రజలు ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనపర్తి నియోజకవర్గంలో దౌర్జన్యాలు, అక్రమాలు, దాడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, చివరకు ప్రభుత్వ ఆస్తులను కూడా వదలకుండా లూటీ చేయడం శోచనీయమని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అండదండలతోనే టీడీపీ నేత చిట్టిబాబు వాస్తు పేరుతో ప్రభుత్వ ఆసుపత్రిభూమినిఆక్రమించుకున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల స్వార్థం కోసం వినియోగించుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఆసుపత్రి సిబ్బందిని వివరణ కోరగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకే ఈ రహదారినిర్మాణంజరుగుతోందనివారు వెల్లడించడమే పాలకుల పెత్తనానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్షలతో వైయస్ఆర్‌సీపీ సానుభూతిపరుల ఇళ్లు, షాపులు కూల్చివేయడమే కాకుండా, దేవాలయ ఆస్తులపై కూడా దాడులు జరుగుతున్నాయని, ఇప్పుడు ఏకంగా ప్రభుత్వ ఆసుపత్రులకే ముప్పు తెచ్చే స్థాయికి పాలన దిగజారిందని తీవ్రంగా విమర్శించారు.

ఈ అక్రమాలపై స్థానిక ఎంపీ పురంధేశ్వరి మౌనం వహించడం ఎందుకని ప్రశ్నించిన ఆయన, ప్రజలు ప్రతి విషయం గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పకుండా చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణాన్ని ధ్వంసం చేసిన వారంతా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన రోజు తప్పక వస్తుందని స్పష్టం చేశారు.

# శ్రీవారి సేవలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు.

**జనసముద్రం న్యూస్ ,జనవరి 23**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల .**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం ఉదయంవిచ్చేశారు.వారికిఆలయఅధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ తో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులువేదఆశీర్వచనాలుస్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.ఈవో వై .భద్రాజి వారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, రేగంటి రాంబాబు, రాజమండ్రి పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ముళ్ళపూడి దొరాజి, జడ్పిటిసి శామ్యూల్, గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, గోపాలపురం నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి భరత్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, మండల పార్టీ నాయకులు నాదెండ్ల వేణు, నాదెండ్ల సురేంద్ర, తుంపాటి సత్యనారాయణ, యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు.

**- రక్తదానంతో ప్రాణరక్షణ, ఆరోగ్యవృద్ధి.**

**-మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.మైలవరంలో భారీ రక్తదాన శిబిరం.**

**(మైలవరం )జనవరి 23:జనసముద్రం న్యూస్ ప్రతినిధి:**

రక్తదానంతో అపాయంలో ఉన్న వారి ప్రాణాలు రక్షించుటతో పాటు రక్తదానం చేసిన వారికి కూడా ఆరోగ్యవృద్ధి కలుగుతుందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్, పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఏపీ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ , జన్మదినోత్సవ వేడుకలు మైలవరం పట్టణంలో, మైలవరంలోకి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంకా లితీష్ , ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు అధికసంఖ్యలో రక్తదానం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహాదేవ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జల్లి కృష్ణను పరామర్శించారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, పాల్గొని కేకును కట్ చేశారు. నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత స్వర్గీయ, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, మాట్లాడుతూ ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టడానికి నారా లోకేష్ సర్వశక్తులు ఒడ్డిస్తున్నారని అన్నారు.

తాతకు తగిన మనుమడిగా, తండ్రికి తగిన తనయుడిగా లోకేష్ పాలనలో టెక్నాలజీతో నూతన ఒరవడికి శ్రీకారం చూట్టారని అన్నారు.

ఏపీకి పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం చంద్రబాబు , నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.

విద్యారంగంలో కూడా ఆయన ఆలోచనలు పేదల బిడ్డలబంగారుభవిష్యత్తుకుబాటలు వేస్తున్నాయన్నారు.

మంత్రి శ్రీ నారా లోకేష్ , ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులు లోకేష్ ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఘనంగా స్వాగతం. లభించింది. ప్రజా అవసరార్థం టీడీపీ నాయకులు వేముల బాబు ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకరును ప్రారంభించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఒంటిమిట్టలో ఘనంగా మంత్రినారా లోకేష్ జన్మదిన వేడుకలు

**ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్,జనవరి 23:**

రాష్ట్ర మంత్రినారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఒంటిమిట్ట టిడిపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఒంటిమిట్ట మండలం టిడిపి మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, మండల టిడిపి సీనియర్ నేత స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్వీ రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానిక ి ముఖ్యఅతిథిగా గాలివీడు శ్రీనివాసరాజు హాజరయ్యారు. వారు ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. లోకేష్ బాబు కు జై అంటూ నినాదాలు చేశారు.

వారు తాత స్ఫూర్తి తండ్రి అడుగుజాడలలో నడుస్తున్నారని కొనియాడారు.

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి చెమ్మర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేటలో పెద్ద సంఖ్యలో యువత రక్తదానం చేశారని అన్నారు. ఇటువంటి రక్తదానశిబిరాన్ని చరిత్రలో ఎప్పుడు నిర్వహించలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అద్దలూరు ముద్దుకృష్ణారెడ్డి, కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, బొద్దే వెంకటరమణ, ఆలూరు వెంకటసుబ్బయ్య, అడ్వకేట్ ఆదినారాయణ, అడ్వకేట్ రామదాసు, గఫూర్, నామాల వెంకటయ్య, శ్రీహరి, ఆంజనేయులు రెడ్డి, చిట్టి పల్లె నరసింహులు, నరసింహ, మౌల, నాగరాజు, చింత గింజల సుబ్రహ్మణ్యం, పొట్టేటి రాజారెడ్డి, రోశయ్య,ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.





# నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం.

(మైలవరం)జనవరి 23: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:





నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాట ప్రతిభ ప్రతి ఒక్కరికి ఆదర్శం అని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ రెడ్డి గారు తెలిపారు. గురువారం ఆయన జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.యూనిట్) ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'ఆజాద్ హిందూ ఫౌజ్' అనే సంస్థను ఏర్పాటు చేసి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారని బ్రిటీష్ వారి నుండి భారతదేశానికి విముక్తి కలగాలంటే శాంతి, అహింస మార్గాలే కాదు సాయుధ పోరాటం కూడా చేయాలని అప్పుడే మనకు స్వాతంత్ర్యం వస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి అని అలాగే ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికరీతిన పోరాడి స్వాతంత్ర్యం సంపాదించాలనే ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు.

కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వార్షికోత్సవం సందర్భంగా ఆయన నినాదాలను, మాటలను మరోసారి గుర్తు చేసుకుందామని ధైర్యం, నిర్భయం మరియు అజేయత సంప్రదాయం లేని సైన్యం శక్తివంతమైన శత్రువుతో పోరాటంలో ఎప్పటికీ విజయం సాధించలేదు అని అలాగే అహింస మార్గంలో మాత్రమే స్వాతంత్ర్యం లభించదని ఆయుధాలను చేతపట్టే స్వాతంత్ర్యం సాధించగలమనే నినాదాన్ని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ లేవనెత్తారు. భారత్ ఆయుధాలతో సైనిక మార్గంలో పోరాడటం తెలుసని ప్రపంచానికి ఎత్తి చూపిన ఘనత నేతాజీకే చెందుతుందని ఆయన మాటలను గుర్తు చేసారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ రెడ్డి , డీన్స్, జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ , ఎస్.ఉమామహేశ్వర రెడ్డి , యన్.సి.సి కోఆర్డినేటర్ ఆర్. పవిత్ర, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు.

## ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి.



భారీ కేక్ కటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే



రక్తదానం చేస్తున్న వ్యక్తికి ధ్రువీకల పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే.

జనసముద్రం న్యూస్ ,జనవరి 23
ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.

రాష్ట్ర ఐటీ మరియు విద్య శాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 43 వ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ద్వారకాతిరుమల లో ఘనంగా జరిగాయి.

ముందుగా ఎమ్మెల్యే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మొగతడకల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో బయలుదేరి స్థానిక వి కన్వెన్షన్ లో ఉచిత మెడికల్ క్యాంప్, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఎమ్మెల్యే, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి యువ నాయకులు మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ , కార్య దక్షిత కలిగిన యువ నాయకుడిగా నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అలాగే తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అండగా నిలుస్తూ విద్యాశాఖలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నారని పేర్కొన్నారు. ఐటీరంగం అభివృద్ధిలో కూడా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లి ఆయన చేస్తున్న



కృషి ప్రశంసనీయమని అన్నారు.

అటువంటిసమర్ధవంతమైననాయకుడుఆయురారోగ్యలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు కోరారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన ఓం ప్రకాష్ ను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు మరెన్నో కార్యక్రమాలు చేయాలన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేశారు.ఎన్టీఆర్ ఈ కార్యక్రమంలో 30 మంది వైద్యులచే నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు లో సుమారు 2500 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు. వచ్చిన అందరికీ భోజనాలు ఏర్పాట్లు చేశారు.100 మందికి పైగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వ్యక్తులకి ధ్రువీకరపత్రాన్ని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యుద్ధనపుడి బ్రహ్మరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కూచింపూడి ఉదయభాస్కర్, రాష్ట్ర హోజ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్, గోపాలపురం మండల పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము, మాజీ జడ్పిటిసి సభ్యులు లక్ష్మీ రమణ, మాజీ పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మొగతడకల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు, రేగంటి రాంబాబు, బొబ్బ రాము, మల్లపూడి దొరాజి చౌదరి, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, రాజమండ్రి పార్లమెంట్ కార్యదర్శి దాసరి ధనలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ పోతన ధర్మరాజు, దేవరపల్లి సొసైటీ చైర్మన్ ఆండ్రు అనిల్, రాము, గోపాలపురం మండల పార్టీ నాయకులు శరత్, జేష్ఠ శ్రీను, ద్వారకాతిరుమల సర్పంచ్ కుంటం స్వర్ణలత, గ్రామ పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషు, రాజమండ్రి పార్లమెంట్ అధికారిక ప్రతినిధి ఏపూరి దాలయ్య ,ఐ టి డి పి అధ్యక్షుడు ఏపూరి కిషోర్, మండలంలోని వివిధ అనుబంధ విభాగాలు అధ్యక్షులు మండల జనసేన అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, మండల బిజెపి అధ్యక్షులు చిలక వీరస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది- బీర్ల అయిలయ్య.

జనసముద్రం న్యూస్ ,జనవరి 23





యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని న్యూ వివేర హోటల్ లో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా నిర్భహించిన సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి సితక్క ముఖ్యఅతిథిగా విచ్చేసారు.

ఈ సన్నాహక సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ మందుల సామెల్ హాజరైయ్యారు.

**ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.**

జిల్లాలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని తెలిపారు.

మహిళలకు వడ్డీలేని రుణాలు, రైతులకు రైతు భరోసా, యువతకు ఉపాధి అవకాశాలు వంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్‌పై నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు.

రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో ముందుకు సాగితే విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు.

ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీని మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం చేసే దిశగా కీలకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మహిళ సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి ,మాజీ డిసిసి అధ్యక్షుడు సంజీవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, పోతనక్ ప్రమోద్ కుమార్ తంగళ్ళపల్లి రవికుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ఉపేందర్ రెడ్డి, బర్రె జహంగీర్, కూర వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు సర్పంచులు చైర్మన్లు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమా కట్టడలను కూల్చి వేయండి

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ 23

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మెరుకు అనిల్ కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్, ఇంద్రనగర్ లోని డ్రైనేజ్ మరియు వరదా ప్రవహానికి అడ్డుగా ఉన్నటువంటి అక్రమా కట్టడలను తొలిగించాలనీ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలసి వినతి పత్రం అందజేషారు కార్యక్రమములో మోసిన్, విజయశేకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నరు



# మన మదనపల్లికి కుబోటో ట్రాక్టర్ షోరూమ్ వచ్చిందోచ్..!!





జనసముద్రం న్యూస్, మదనపల్లి, 23 జనవరి:

ప్రముఖ జపాన్ టెక్నాలజీ తో కలిగిన కుబోటో కంపెనీ మదనపల్లిలో తన షోరూమ్ ను ఈరోజు ఉదయం 10 గంటలను కుబోటో స్టేట్ హెడ్ మరియు రీజినల్ హెడ్ ఆధ్వర్యంలో వేలాది మంది రైతుల సమక్షంలో మరియు మదనపల్లి ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సమక్షంలో ఎం ఆర్ అగ్రి ఫారం పేరు తో మదనపల్లె పుంగనూరు బైపాస్ రోడ్డులో ప్రారంభించడం జరిగింది. ప్రారంభం సందర్భంలో మదనపల్లె రోడ్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర కుబోటో మినీ ట్రాక్టర్ డ్రైవ్ చేసి కొద్దిసేపు మేనేజ్మెంట్ తో సరదాగా గడిపాడు. ఇంతకుమునుపే బయట నుంచి కుబోటో ట్రాక్టర్లు కొనుక్కున్న రైతన్నలకు మరియు కొత్తగా కొనుక్కోవాలని కొన్న రైతులకి ఈ షో రూమ్ చాలా ఉపయోగకరంగా ఉండనున్నది. కొత్తగా 50 హెచ్పి గల ట్రాక్టర్ సర్వీస్ నుంచి 6 వేల వరకు ఖర్చు రానుండగా ఎం ఆర్ అగ్రి ఫారం వారు 50 నుండి 55 హెచ్పి గల కుబోటో ట్రాక్టర్లకి కేవలం 2999 రూపాయలకే పూర్తి ఆయిల్ సర్వీస్ చేయబడును అని రైతులకు తెలియజేస్తున్నారు.

ఈ సదుపాయాన్ని రైతులు ఉపయోగించగలరని ఎమ్మార్ అగ్రి ఫ్రాం మేనేజ్మెంట్ ఆశిస్తున్నారు.

# నేడు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి షెడ్యూల్ వివరాలు



జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 23;

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా శనివారం ఉదయం 11.30 నిమిషాలకు దుర్గి మార్కెట్ యార్డ్ నందు జరిగే నూతన కమిటీ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.30 నిమిషాలకు దుర్గి మండలం కేంద్రంలోని ముటుకూరు రోడ్డు నందు నూతనంగా నిర్మించిన మొక్కజొన్న డ్రైయర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో తెలియజేసింది.

# ప్రమాణస్వీకారోత్సవానికి రండి..! అని జూలకంటి ని కలిసిన జిల్లా అధ్యక్షులు జానీ

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, జనవరి 23;





ఈనెల 29వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని ఎస్ఎన్ కళాశాల మైదానంలో జరగనున్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా ఆహ్వానించారు. శుక్రవారం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి ని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాల పై ఇరువురు కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

అనంతరం ఎమ్మెల్యే జూలకంటిని ఘనంగా సన్మానించి, ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకావాలని అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ఆహ్వానించారు. ఆయనతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, మైనార్టీ నాయకులు వెంట ఉన్నారు.

# నారా లోకేష్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యాగంటి మల్లిఖార్జునరావు





జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి 23;

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖల మంత్రి నారా లోకేష్ బాబు కి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో కేక్ కట్ చేసి యువగళం నాయకుడికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పెట్టుబడుల సాధనలో అగ్రగామిగా నిలుపుతూ, యువతకు ఉద్యోగ-ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్న మీ నాయకత్వం ప్రశంసనీయం తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలు అందరికి కూడా గర్వకారణమని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా నవ్యాంధ్ర నిర్మాణానికి దూరదృష్టితో పనిచేస్తూ, విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్న తీరు స్ఫూర్తిదాయకం అని వెల్లడించారు. యువతకు ఆత్మవిశ్వాసాన్ని నింపే యువనేతగా, పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇస్తూ ప్రజా సేవకు పునరంకితమవుతున్న మీ అంకితభావం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను అని వెల్లడించారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నాయకుడు లోకేష్ బాబు అని కొనియాడారు. కార్యకర్తల సంక్షేమం కోసం భారతదేశంలో మొట్ట మొదటి సారిగా పార్టీ సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన ఘనత లోకేష్ దే అని గుర్తు చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకుని భరోసా కల్పిస్తున్నారు నారా లోకేష్ బాబు అని తెలియజేశారు. భగవంతుని ఆశీస్సులతో మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజా సేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని యాగంటి తెలియజేశారు.

# వేలాల జాతర పనులు ప్రారంభం,



జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 23:

మహాశివరాత్రి ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లాలో జరిగే అతిపెద్ద జాతర వేలాల మల్లికార్జున స్వామి జాతర ఏర్పాట్లను శుక్రవారం రోజున దేవాదాయ శాఖ పోలీస్ శాఖ అధికారులు ప్రారంభించారు, జైపూర్ ఎసిపి ఏ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకొని వేలాల వద్ద గుట్టపైన గుట్ట క్రింద జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతారని కాబట్టి ప్రతి సంవత్సరం చేస్తున్నట్టుగా ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందని అన్నారు, వారి వెంట జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్, వేలాల సర్పంచ్ దేగ స్వప్న, ఉపసర్పంచ్ సుందిళ్ల రాజలింగు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, నాయకులు నగేష్, పాల్గొన్నారు

# సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి నాగయ్య.

## -విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఉపసర్పంచులు.



పినపాక,జనవరి 23, జనసముద్రం న్యూస్.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎం కప్ క్రీడలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎంఈఓ నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక క్లస్టర్ లోని ఉపసర్పంచ్ లు నిట్టా శిరీష, అచ్చ నవీన్, బోడ తిరుపతి పాల్గొన్నారు. సీఎం కప్ టోర్నమెంట్ కు 50 మంది పిల్లలు తమ పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందని హెడ్మాస్టర్ రమణ తెలిపారు. విద్యార్థులు క్రీడలలో ఉన్నతంగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# భద్రా చలం లో భక్త రామదాసు 393వ జయంతి సందర్భంగావాగ్గేయకారఉత్సవాలు.





**జన సముద్రం న్యూస్ జనవరి 23**
**బ్యూరో చీఫ్ టెంపుల్టౌన్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో, దేవస్థానం పరిధిలోని చిత్రకూట మండపంలో భద్రాచలం లో భక్త రామదాసు గారి393వ జయంతిని పురస్కరించుకుని శుక్ర వారం నుం డి ఈనెల 27వ తేదీ వరకు ఐదు రోజులపాటు వాగ్గేయకార ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన భక్త రామదాసు గారి జయంతి ఉత్సవ సందర్భంగా భక్త రామదాసు గారి చిత్రపటాన్ని నగర వీధులలో ఊరే గింపు చేసి, గోదావరి నదికి పూజలు నిర్వహించి, భక్త రామదాసు గారి విగ్రహానికి పూజా ది కాలు నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చిత్రకూట మండపంలో జరిగిన ఉత్సవంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు ఈవో దామోదర్ రావు, వేద పండితులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, శృంగేరి మహాసంస్థానం ధర్మాధికారి శ్రీ కృష్ణమోహన్, స్థానిక ప్రముఖులు శ్రీ కపిల వాయి. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ భక్తి గీతాలు, త్యాగరాజు, అన్నమాచార్య, రామదాసు కీర్తనలతో పాటు ప్రముఖ గాయకులు, వాగ్గేయకారులచే ప్రత్యేకసంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

భక్తి,సంగీతం,సంస్కృతి సమ్మేళనంగా నిర్వహించబడే ఈ వాగ్గేయకార ఉత్సవాలకు భక్తులు, సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని దేవస్థాన అధికారులు కోరారు.

# ప్రజా సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి , మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ జనవరి 23, 2026:**

గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైనసర్పంచ్‌లుబాధ్యతాయుతంగావ్యవహరించాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో నూతన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింప

కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఆదేశాల మేరకు తొలి దశలో 101 మందికి 5 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ శిక్షణలో చెన్నూర్, జైపూర్, హాజీపూర్, లక్షెట్టిపేట, భీమారం, మందమర్రి మండలాలకు



చెందిన సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరిగిందని,సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.

సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలనుప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు.

అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, మాస్టర్ ట్రైనర్, కొమ్మర సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మోహన్, సాయి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారులు శ్రీపతి బాపు రావు, వేదాల శ్రీనివాస్, బుగ్గరాం శ్రీనివాస్, సతీష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లుఅనిల్‌కుమార్,వెంకటేష్,మహేష్,సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నరేందర్, పంచాయతీ కార్యదర్శులు సుమన్, నరేందర్, నాగరాజు, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది వెంకటేష్, ప్రజ్ఞ, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య అందించే దిశగా యంగ్ ఇండియా పాఠశాలల ఏర్పాటు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి**
**సిరిపురం మధుకర్ జనవరి 23, 2026:**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

శుక్రవారంజిల్లాలోనిబెల్లంపల్లిపట్టణంలో మంచిర్యాల డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, టి జి ఈ డబ్ల్యూ ఐ డి సి ఈ.ఈ., మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ జె. సంపత్ లతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యావ్యవస్థను మరింత పటిష్టం చేసే లక్ష్యంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో 3 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా బెల్లంపల్లి పట్టణంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణానికి అనువైన 25 ఎకరాల విస్తీర్ణంలో పాఠశాల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధి కొరకు ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు కేటాయించడం జరుగుతుందని, విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు.




మంచిర్యాల జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల అభివృద్ధికి ఒక్కొక్క పాఠశాలకు 1 కోటి రూపాయల చొప్పున మంజూరు చేసి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 30 మంది విద్యార్థుల వరకు ఒకరు, 30 నుండి 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులచొప్పున నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాఠశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెరిగిందని, రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య ఈ విద్యా సంవత్సరంలో గణనీయంగా పెరిగిందని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు డైనింగ్ హాల్, ఆట స్థలం, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పాఠశాలను ఏర్పాటు చేసి 2 వేల 500 మందికి పైగా విద్యార్థులకు 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, కుల మతాలతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ ఒకే రకమైన విద్య, ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు వసతి గృహంతో పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక వసతి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగవంతం చేసి 2027 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు ఒడిబియ్యం సమర్పణ నేరేడుమెట్టు గ్రామ బొడ్రాయి 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ

**మేడ్చల్ మల్కాజ్‌గిరి,23 జనవరి (జన సముద్రం న్యూస్)**

నేరేడుమెట్టు గ్రామ బొడ్రాయి 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గ్రామంలో ఉన్న అన్ని అమ్మవార్ల దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాల కోసం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఒడిబియ్యం సమర్పించిన దేవాలయాలు:

శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం, శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ దేవాలయ అవరణలోని

శ్రీ నల్లపోచమ్మ, ముత్యాలమ్మ దేవాలయం,

శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, మూడుగుళ్లు శ్రీ నల్లపోచమ్మముత్యాలమ్మ దేవాలయం, న్యూ విద్యానగర్ శ్రీ పోచమ్మ దేవాలయం, ఆర్కే పురం శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం, శ్రీ ముత్యాలమ్మ దేవాలయం.

ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ,** బొడ్రాయి ఆశీస్సులతో గ్రామం సుఖసంతోషాలతో, శాంతియుతంగా కొనసాగుతోందని తెలిపారు. గ్రామ ప్రజలంతా ఐక్యతతో ముందుకు సాగుతూ బొడ్రాయి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.




# అంబేద్కర్ చిత్రపటంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరపాలి : సోంపల్లి తిరుపతి.

**- గణతంత్ర దినోత్సవం రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి**
**- తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేసిన అంబేద్కర్ సేవాసమితి ఇంటర్నేషనల్ ఇన్చార్జ్.**

**పినపాక,జనవరి 23, జనసముద్రం న్యూస్.**

భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బహుజన వర్గాల విమోచకుడు, భారత గణతంత్రానికి పునాది వేసిన మహానాయకుడుడా.బాబాసాహెబ్అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం రోజున ప్రతి గ్రామంలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేసిజాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల తాసిల్దార్ కి బహుజన ఉద్యమ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోంపల్లి తిరుపతి ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా సమితి ములుగు జిల్లా ఇన్‌చార్జ్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రాజ్యాధికార



సమితి రాష్ట్ర నాయకులు, షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శి తదితర నాయకులు గ్రామస్థాయి కార్యకర్తలతో కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని అధికారికంగా వినతిపత్రం సమర్పించారు. గణతంత్ర దినోత్సవం అనేది కేవలం జెండా ఎగరేసే కార్యక్రమం మాత్రమే కాకుండా, భారత రాజ్యాంగ విలువలను ప్రజలకు గుర్తు చేసే పవిత్ర సందర్భమని పేర్కొన్నారు. రాజ్యాంగం లేకపోతే ఈ దేశంలో కోట్లాది మంది బడుగు, బలహీన, దళిత, ఆదివాసీ, మైనార్టీ వర్గాలకు సమాన హక్కులు, సమాన అవకాశాలు ఉండేవి కావని స్పష్టం చేశారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎంఈఓ నాగయ్య.

## - జానంపేట క్లస్టర్లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం.



**పినపాక, జనవరి 23, జనసముద్రం న్యూస్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానకీపేటలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలను జానంపేట గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పల్లెల నుండి పట్టణ స్థాయి వరకు క్రీడల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడలను యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించి మండల , నియోజకవర్గ స్థాయిలో రాణించి జిల్లాస్థాయి క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరగటంతో పాటు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానంపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి, ఈ బయ్యారం పిడి బి. వీరన్న, జానంపేట వార్డు మెంబర్లు, పొనుగోటి చందర్ రావు, కంబ్బాకు రమేష్, వాసం కుమార్, విజయ క్రాంతి రిపోర్టర్ పినపాక అత్తి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దందర నరేష్, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జేయు ఎన్ యు జె ( ।) క్యాలెండర్ ఆవిష్కరించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జనవరి 23**


మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టీఎస్ జేయు ఎన్ యు జె క్యాలెండర్ ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గూడూరు తన నివాసంలో ఆవిష్కరించారు..



ఈ సందర్భంగా జాతీయ ఏస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో టీఎస్ జేయు ఎన్ యు జె ( (।) రాష్ట్ర నాయకత్వం, జిల్లాలలో చేస్తున్న యాంటీ డ్రగ్స్ & నార్కోటిక్స్ ర్యాలీలు, రోడ్డు భద్రతా ర్యాలీలు ప్రజా ప్రయోజనార్ధం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందిస్తున్నామని, జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేస్తున్న అవగాహనా కార్యక్రమాలను జర్నలిస్ట్ ల ప్రయోజనం కోసం గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణా రాష్ట్రంలో నిర్వహిస్తున్న పలు సేవలను మహబూబాబాద్ జిల్లా కమిటీ ద్వారా విని టీఎస్ జేయు ఎన్ యు జె ((।) యూనియన్ కు అభినందనలు తెలిపారు.జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు సహకారం అన్ని విధాలుగా అందిస్తామని ఇంకా ప్రజా ప్రయోజన అవగాహనా కార్యక్రమాలను, జర్నలిస్ట్స్ సంక్షేమ కార్యక్రమాలు విస్తృత పరచాలని తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రతినిధులను కోరారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా టీఎస్ జేయు ఎన్ యు జె (।) అధ్యక్షులు చిర్రగొని ఉదయ్ ధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి సతీష్ చారి,మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, మాజీ ఎంపీటీసీ గుగులోత్ మదన్ లాల్, మహేందర్ రెడ్డి, మురళి, గుగులోత్ రఘు తదితరులు పాల్గొన్నారు..

# ధర్మారంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**జనసముద్రం న్యూస్ జనవరి 23**
**రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**

అంగరంగ వైభవంగా వసంత పంచమి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారంలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల విద్యాధికారి అయిన డాక్టర్ మాలోతు మురళి నాయక్ చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు ఉపాధ్యాయ వర్గం పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రీమతి డి స్వప్న నాగరాణి మధుకర్ శ్రీధర్ చిరంజీవిలు మరియు అంగన్వాడి కార్యకర్త శ్రీమతి రమాదేవి పాల్గొనడం జరిగింది.

# రేషన్ రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలుగల రాజయ్య ఆధ్వర్యంలో సివిల్ సప్లై అధికారి శ్రీ రోజా రాణి జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణ శాలువాతో సన్మానం




**జనసముద్రం న్యూస్ జనవరి 23**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో నిన్న హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్లో రాష్ట్రంలో రైతుల ధాన్యం సేకరణ విషయంలో మన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రథమ స్థానంలో ఉంచిన జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీ రోజా రాణి మేడమ్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ హరికృష్ణగార్లకు యాదాద్రి భువనగిరి జిల్లా రేషన్ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలుగల రాజయ్య గారిఆధ్వర్యంలో వారిద్దరికీ శాలువాతో సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమానికి రాష్ట్ర రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి కందుల శంకర్రాష్ట్ర సహాయ కార్యదర్శి , జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోయడ వెంకటేష్ జిల్లా కోశాధికారి ఎడ్ల ఉమా దర్శన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సువర్ణ నర్సిరెడ్డి గారు మోత్కూరు ఐ ఎం జి పాయింట్ అధ్యక్షులు సైదులు , భువనగిరి మండల అధ్యక్షులు రాష్ట్ర సహాయ కార్యదర్శి గంగాదేవి మహేష్ వలిగొండ మండల అధ్యక్షులు పాశం స్వామి రాజపేట మండల అధ్యక్షులు పోచయ్య భువనగిరి మండల ఉపాధ్యక్షులు మల్లేష్ ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు సత్యం అన్ని మండలాల డీలర్స్ పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram